
# నవభూమి

## జిల్లా అనుబంధం

15 ఏప్రిల్,2025 మంగళవారం పేజీలు:12

www.epaper.navabhoomi.in

# సర్వ మానవాళి సమానత్వానికి కృషి చేసిన కారణజన్ముడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- నవభారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు అంబేద్కర్
- ఈర్లపూడిలో డా. బీఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని అవిష్కరించి, పూలమాలతో నివాళులర్పించిన మంత్రి

**ఖమ్మం నవభూమి బ్యూరో, ఏప్రిల్ 14:** అన్ని సమానత్వ నియమాన్ని అనుసరించడం ద్వారా భారత సమాజాన్ని పునర్నిర్మించాలని, నవ భారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు, సర్వ మానవాళి సమానత్వానికి కృషి చేసిన కారణజన్ముడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని మంత్రి, రఘునాథపాలెం మండలం ఈర్లపూడి గ్రామంలో ఏర్పాటు చేసిన డా. బిఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని అవిష్కరించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి




తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, అంబేద్కర్ సామాజిక సంస్కర్త, ఆర్థికవేత్త, రాజకీయవేత్త, ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానీయుడని కొనియాడారు. సమాజంలోని అణగారిన వర్గాలపై సామాజిక, కుల వివక్షను అంతం చేయడానికి నిరంతరం కృషి వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా, ఆ మహానుభావుడు ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. అన్ని వర్గాల సమానత్వానికి కృషి చేసిన కారణజన్ముడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని గుర్తుచేశారు. 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బీఆర్ అంబేద్కర్ దేశానికి తొలి న్యాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారని, తన పదవీకాలంలో సామాజిక, ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి వివిధ చట్టాలు, సంస్కరణలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. మన దేశంలోని అణగారిన వర్గాల ప్రజలకు విద్య యొక్క ప్రాముఖ్యత గురించి



అవగాహన కల్పించడం, వారి ఆర్థిక స్థితిని పెంచడం. భారతదేశం నుంచి కుల వ్యవస్థను నిర్మూలించడానికి "విద్య - ఉద్యమించు - సంఘటితం" అనే నినాదంతో ఆయన ఒక సామాజిక ఉద్యమాన్ని కూడా నడిపించారని తెలిపారు. అందరు మానవుల సమానత్వ నియమాన్ని అనుసరించడం ద్వారా భారత సమాజాన్ని పునర్నిర్మించాలని ఆయన కోరుకున్నారని తెలిపారు.
సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అట్టడుగు వర్గాలకు అవకాశాల కోసం అంబేద్కర్ పేరిట నాలెడ్జ్ సెంటర్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. రాజీవ్ యువ శక్తి పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రజల హక్కుల కోసం అంబేద్కర్ చేసిన పోరాటం ప్రపంచానికి ఆదర్శమని, ఆయన ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రను మంత్రి



ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటి చైర్మన్ హనుమంత రావు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో కార్మికుల హక్కుల నేత రాసూరి శంకర్ మృతి



**కొత్తగూడెం ఏప్రిల్ 14 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ ఉద్యమానికి పర్యాయ పదం, కార్మిక హక్కుల నేత రాసూరి శంకర్ (58 ) ఇక లేరు. సోమవారం చుంచుపల్లి మండలం ధన్ బాద్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వివరాలిలా ఉన్నాయి. సోమవారం శంకర్ తన ద్విచక్ర వాహనంతో రోడ్డు దాటుతున్న క్రమంలో వెనుక వైపు నుండి ద్విచక్ర వాహనం ఢీకొని తీవ్ర గాయాలపాలయ్యారు. కొత్తగూడెం నుండి, గౌతంపూర్ వస్తున్న క్రమంలో ధన్బాద్ వద్ద కుడి వైపు,రోడ్డు దాటుతున్న క్రమంలో కొత్తగూడెం నుండి విజయవాడకు వెళుతున్న ఒరిస్సాకు చెందిన వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వేగంగా వచ్చి రోడ్డు దాటుతున్న శంకర్ ను ఢీకొట్టడంతో ఆయనే కింద పడ్డారు. ఆయన తలకు తీవ్రమైన గాయం కావడంతో స్థానికులు 108లో తొలుత సింగరేణి ప్రధాన ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో, తలకు బలమైన గాయం కావడంతో ముక్కు, చెవుల నుండి రక్తస్రావం అవుతుందని అంతేకాకుండా కుడి చెయ్యి, ప్రక్కటి ఎముకలు విరిగాయని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. శంకర్ టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ మెంబర్, కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షులు రాసూరి శంకర్ ఆయన మరణ వార్త విని బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు

# స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అందించిన మహనీయులు నవభారత నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్

- అదనపు కలెక్టర్లు డా. శ్రీజ, శ్రీనివాస రెడ్డి
- బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

**ఖమ్మం నవభూమి బ్యూరో, ఏప్రిల్ 14:** స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అందించిన మహనీయులు, నవ భారత నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ అని అదనపు కలెక్టర్లు డా. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు అన్నారు. సోమవారం డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని డా. బి.ఆర్. అంబేద్కర్ చౌరస్తాలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి అదనపు కలెక్టర్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బీఆర్. అంబేద్కర్ అని అన్నారు. సమాజంలో అంటరానితనం, బానిసత్వం, అస్పృశ్యతల నిర్మూలనకు, వివక్ష పై అలుపెరుగని పోరాటం చేసి, అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందని అన్నారు. అందరూ సమానంగా, ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు, రిజర్వేషన్లు, అన్ని వెనుకబడిన వర్గాలకు సమానత్వం రావడానికి ముఖ్య కారణం అంబేద్కర్ పోరాటమే అని వారు తెలిపారు.



అంటరానితనం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురైన అవమానాలను ఆయుధంగా మలచుకుని డా. బిఆర్. అంబేద్కర్ ప్రపంచ మేధావి అయ్యారని అన్నారు. ఒక్క రోజే కాదని ప్రతి రోజు ఆ మహానీయుని తలచుకోవాలని చెప్పారు. డా. బిఆర్. అంబేద్కర్ అడుగుజాడల్లో మనందరం నడవాల్సిన అవసరం ఉందని అన్నారు. సమాజంలో ఎవరికి ఎవరు తక్కువ కాదని సమతావాదాన్ని చాటి చెప్పిన మహా మేధావి అంబేద్కర్ అని తెలిపారు. ప్రజలు స్వేచ్ఛగా జీవించడానికి కావాల్సిన అన్ని హక్కులు రాజ్యాంగంలో పొందుపరిచారని అన్నారు. అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వారు కాదని, అందరి వారని, సామాజిక, ఆర్థిక రంగాలకు ఎన్నో సేవలు అందించారని, ఆర్బిఐ ఏర్పాటుకు మూలకారకులు అంబేద్కర్ అని తెలిపారు. అంబేద్కర్ జయంతి మనందరికి పెద్ద పండుగ అని, మహానీయుల సిద్దాంతాలు నేటి తరాల వారు తెలుసుకోవాలని తెలిపారు. మానవాళికి దిశానిర్దేశం చేసిన మహానీయుడు అని కొనియాడారు. మానవాళి



జీవన మనుగడ ముందుకు సాగేందుకు ఆయన జీవితం ఆదర్శమని అన్నారు. డా. బిఆర్. అంబేద్కర్ ఆధునిక ప్రపంచానికి మార్గ నిర్దేశం చేశారని, బహుముఖ ప్రజ్ఞాశాలి అని, అన్ని రంగాలకు ఆరాధ్యుడని అన్నారు. సామాజిక రుగ్మతలను అనుభవించి భావితరాల భవిష్యత్తుకు రుగ్మతలు అడ్డుకారాదని హక్కులు కల్పించారని తెలిపారు. చదువే మార్పుకు మూలమని, ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకోవాలని చాటిచెప్పారన్నారు. బిఆర్. అంబేద్కర్ రచించి రాజ్యాంగం వల్లనే మనమంతా ప్రజాస్వామ్యంలో బలంగా నిలబడగలిగామన్నారు. అంతకుముందు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు డా. బీఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహనీయుని సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, డా. బీఆర్. అంబెద్కర్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ కొట్టే సుధాకర్, అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ, గౌరవ అధ్యక్షులు మట్టే గురుమూర్తి, నందిపాటి మనోహర్, అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు



# కదిలిన మానవత్వం

**కదిలించిన నవభూమి కథనం**

**వలస ఆదివాసి కుటుంబానికి అండగా నిలిచిన మాజీ జెడ్పిటిసి పైడి**

**రూ.5 వేలు, 50 కేజీల బియ్యం అందజేత**



**కొత్తగూడెం ఏప్రిల్ 14 నవభూమి ప్రతినిధి:** ఇంకా సమాజంలో మానవత్వం మిగిలే ఉంది. సాయం చేసే చేతులు ఉన్నాయని, అవి చేయూతకు వెనుకాడవని పలువురు రుజువు చేస్తున్నారు. ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో చత్తీస్గఢ్ కు చెందిన ఆదివాసి వలస కూలి దినేష్ మృతి చెందాడు. అతనికి భార్య నలుగురు పిల్లలున్నారు. నవభూమి కథనంతో విషయం తెలుసుకున్న దమ్మపేట మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు నవభూమి ప్రతినిధి వద్ద వివరాలు తెలుసుకున్నారు. ఆ మేరకు సోమవారం రూ.5 వేలు నగదు, 50 కేజీల బియ్యం ములకలపల్లి మండలం ధర్మనగర్ కి వెళ్లి దినేష్ భార్య లక్ష్మి, పిల్లలకు అందించారు. పైడి వెంకటేశ్వరరావు గ్రామంలో గుడారాలు పరిశీలించి వారి సమస్యలు తెలుసుకున్నారు. శక్తి మేరకు సాయం చేస్తానని, అండగా ఉంటానని వారికి హామీ ఇచ్చారు. దీంతో ఆదివాసీలు హర్షం వ్యక్తం చేసి, కృతజ్ఞతలు తెలిపారు. నవభూమి కథనంతో గతంలోనూ ఉన్నతాధికారి రూ.10 వేలు అందించారు. ఇప్పుడు ఈ సహాయం అందడంతో ఆదివాసీలు కొత్తగూడెం నవభూమి ప్రతినిధి జమీల్‌కి కూడా కృతజ్ఞతలు తెలిపారు.

## సారపాక గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**బూర్గంపాడు ఏప్రిల్ 14 నవభూమి:** అణగారిన వర్గాల ప్రజల జీవితాలలో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని మాల మహానాడు పినపాక నియోజకవర్గం అధ్యక్షులు తుమ్మల కిరణ్ కుమార్ అన్నారు. మండలంలోని సారపాక గ్రామంలో అంబేద్కర్ 134వ జయంతి ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి సత్కరించి అనంతరం అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలని ఆయన మన కోసం జీవితాన్ని త్యాగం చేశారు.ఆ త్యాగాన్ని మరువకుండా ఆయన సూచించిన మార్గం లో నడవలాని కోరారు. యువత మంచి మార్గాన్ని ఎంచుకొని జీవితాలను సురక్షితంగా ఉంచుకోవాలని ప్రతీ అవకాశాన్ని వాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తమ్మల కిరణ్ కుమార్ నియోజకవర్గ అధ్యక్షులు ఇలాంగి లాలయ్య, దాసరి ప్రసన్న, పాలకుర్తి ప్రభాకర్, బర్ల రామకృష్ణ, పదముత్యం రమేష్, కొంగ మహేష్, చెలికాని శివ, బయ్యని శంకర్, తోటమల్ల రాము, మాచర్ల సంపత్, గోళ్ళ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## పేట్ బషీరాబాద్‌లో ప్రభుత్వ భూములు కబ్జా

**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 14:(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పేట్ బషీరాబాద్‌లో సర్వే నం. 25/1 ప్రాంతంలోని రంగారెడ్డి బండలో వరుస సెలవుల కారణంగా కొన్ని రాజకీయ నాయకులు, వారి అనుచరులు అక్కడ ప్రభుత్వ భూమిని కబ్జా చేయడం ప్రారంభించారు. కుర్చీలు వేసుకొని బేస్ క్యాంప్ లా ఏర్పాటు చేసుకొని ఆక్రమణను చక్కగా సాగిస్తున్నారు..కోట్ల విలువైన భూమిని ఈ విధంగా ఆక్రమించడం చూస్తున్న అధికారులు ఏమీ చర్యలు తీసుకోవడం లేదు. ముఖ్యంగా RI విజయ్ కుమార్ పై తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి

# అసమానతలు లేని సమాజ నిర్మాణమే అంబేద్కర్‌కు ఘనమైన నివాళి

**■ సింగరేణి సీఎండీ బలరామ్**





**కొత్తగూడెం ఏప్రిల్ 14 నవభూమి ప్రతినిధి:** భారత జాతిని ఏకతాటిపై నిలిపేందుకు గొప్ప రాజ్యాంగాన్ని అందించిన ప్రపంచ మేధావి, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జీవితం ప్రతీ ఒక్కరికీ ఆదర్శమని, ఆయన స్వప్నించిన సమ సమాజ నిర్మాణం కోసం అందరం కృషి చేయడమే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. సింగరేణి భవన్ లో సోమవారం జరిగిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా మాట్లాడారు. స్వతంత్ర భారతదేశ ప్రగతికి అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం దిశా నిర్దేశం చేసిందన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన హక్కుల వల్లే ప్రతీ ఒక్కరికీ స్వేచ్ఛా, సమానత్వం, సమాన అవకాశాలు లభించాయన్నారు. కార్మికులకు, మహిళలకు హక్కులను కల్పించిన ఆయన అన్ని వర్గాలకు సంబంధించిన వ్యక్తి అని కొనియాడారు. ప్రపంచంలోనే ప్రభావశీల వ్యక్తుల్లో అంబేద్కర్ అగ్రగణ్యుడు అని కొనియాడారు. అంబేద్కర్ చెప్పినట్లుగానే విద్య ద్వారానే అవకాశాలను దక్కించుకోగలుగుతామని, ప్రతీ ఒక్కరు చదువుకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కార్యక్రమానికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం.సుభానీ అధ్యక్షత వహించి ప్రసగించారు. ఎస్సీ, ఎస్టీ అసోషియేషన్ ప్రతినిధి బోడ భద్రు మాట్లాడారు.కార్యక్రమంలో సింగరేణి భవన్ అధికారులు, ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలే బడుగు బలహీన వర్గాలకు శ్రీరామరక్ష

**■ కొత్వాల నాయకత్వంలో అంబేద్కర్‌కు నివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణులు**







**పాల్వంచ టౌన్ ఏప్రిల్ 14 నవభూమి ప్రతినిధి:** పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగం రచించిన బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలే ప్రజలందరికీ శ్రీరామరక్ష అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి కొత్వాల తో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అణగారిన ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు. ఆ మహనీయుని ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహిపతి రామలింగం, కాల్వ దేవదాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండ%శీ% వెంకన్న గౌడ్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, వై వెంకటేశ్వరరావు, బాలినేని నాగేశ్వరరావు, ఎస్ వి ఆర్ కె ఆచార్యులు, కాపర్తి వెంకటాచారి, ఎస్సీ, ఎస్టీ పరిరక్షణ సంఘం నాయకులు కాల్వ భాస్కరరావు, కాల్వ ప్రకాష్, కొత్తపల్లి సోమయ్య, కత్తి శ్రీను, దాసరి నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు చింతా నాగరాజు, ఎస్కే చాంద్ పాషా, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, దారా చిరంజీవి, పులి సత్యనారాయణ, బండి అంబేద్కర్, సందు ప్రభాకర్, కాపా శ్రీను, ఎస్.కె భాష, డిష్ నాగేశ్వరరావు, వాసు మల్ల సుందర్, మల్లికార్జున్, ప్రదీప్, ఆర్ శ్రీను, ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి బట్టు దేవీలాల్ నాయక్, దర్మసోత్ ఉపేందర్, బట్టు వీరు నాయక్, మస్నా శ్రీనివాసరావు, ఎస్.కె షఫీ, బండి నాగరాజు, నందిగామ జయరాజ్, తదితరులు పాల్గొన్నారు

# ప్రియుడుని హత్య చేసిన ప్రియురాలు అరెస్ట్

**■ రిమాండ్‌కు తరలింపు**

**ఖమ్మం, క్రైం, నవభూమి, ఏప్రిల్ 14:** ప్రియుడిని హత్య చేసిన కేసులో తప్పించుకుని తిరుగుతున్న ప్రియురాలని ఆదివారం ఖానాపురం హవేలీ పోలీసులు అరెస్టు చేసి కోర్టుకి రిమాండ్ కు తరలించారు. సిఐ భాను ప్రకాష్ తెలిపే వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లా చింతలపూడి మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన మడికంటి లావణ్య కొంతకాలంగా ఖమ్మం నగరంలోని నేతాజీ నగర్ లో నివాసం ఉంటోంది.

గతంలోనే వివాహం అయిన లావణ్య భర్తతో విభేదాలతో విడిగా ఉంటూ తొలుత సత్తుపల్లిలో ఒక అపార్ట్ మెంట్‌లో తన తండ్రితో కలిసి నివాసం ఉండేది. ఏడాది క్రితం లావణ్య తండ్రి మరణించాగా అప్పటికే కొసనా రవి ప్రసాద్ అనే వ్యక్తితో ఆమెకు పరిచయం ఏర్పడి అది వివాహేత సంబంధానికి దారి తీసింది. ఇద్దరు కలిసి సత్తుపల్లిలో ఓ ఇంట్లో కిరాయికి ఉంటూ సహజీవనం చేస్తున్నారు. ఐదు నెలల క్రితం ఖమ్మం నేతాజీ నగర్ కు మక్కాం మార్చి ఇల్లు అద్దెకు తీసుకోని టైలరింగ్ చేస్తూ ఇద్దరు కలసి జీవిస్తున్నారు. ఇటీవల రవి, లావణ్య మద్య తరుచు వివాదాలు చోటు చేసుకోవడంతో మద్యానికి బానిసైన రవిప్రసాద్ ఏప్రియల్ 6 వ తేదిన సాయంత్రం అతిగా మద్యం సేవించి ఇంటికి వచ్చి అనుమానంతో లావణ్యతో గొడవ పడ్డాడు. రాత్రి 7 గంట సమయంలో ఇద్దరి మధ్య మరోసారి వివాదం తలెత్తడంతో బెడ్ రూమ్ లోకి వెల్లి తలుపులు వేసుకున్నారు.


అతను లావణ్య కుడి చెయ్యిపై గట్టిగా కొరకాడంతో అతని భాదలు తట్టుకోలేక అతని చంపాలని నిర్ణయించుకుంది లావణ్య. అదే తడువుగా బనీన్ తో అతని గొంతు నులిమీ ఊపిరి ఆడకుండా చేసి కాళ్లతో తన్ని కిందపడవేయడంతో తలకు గాయమై రవి మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలాన్ని చేరుకున్న పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. పరారీలో ఉన్న లావణ్యను ఆదివారం అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి కోర్టు రిమాండ్ తరలించినట్లుగా సిఐ భానుప్రకాశ్ తెలిపారు

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



**చింతకాని, నవభూమి, ఏప్రిల్ 14:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పందిళ్ళపల్లి మాజీ ఎంపీటీసీ ఓర్సు వీరభద్రం సూచించారు. సోమవారం మండల పరిధిలోని గాంధీనగర్ గ్రామం కాంగ్రెస్ నాయకులు గునిగంటి వీరస్వామి నివాసం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలు నేటి సమాజంలోని అసమానతలను తొలగిస్తున్నాయన్నారు. అంబేద్కర్ భారత రాజ్యాంగ రూప శిల్పిగా ,ప్రజా హక్కులను పొందుపరిచి రాజ్యాంగాన్ని నిర్మించాలని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ సూచించిన మార్గంలో దళితులు, గిరిజనులు, పేదలకు సమాన సంక్షేమాన్ని అందిస్తున్నదన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అభినవ అంబేద్కర్ అని కొనియాడారు. బడుగుల అభ్యున్నతికి మల్లు భట్టి విక్రమార్క ఆర్థిక మంత్రిగా వేలాది కోట్ల రూపాయలు మంజూరు చేయిస్తున్నారని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధికి బాటలు వేస్తున్నాయని ఇదే అంబేద్కర్ మార్గమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వంగూరి రమేష్ నాయకులు కూరపాటి రాము, రిటైర్డ్ ఆర్మీ గునిగంటి వీరస్వామి, కాంగ్రెస్ నాయకులు నాగేంద్రబాబు, రాజకోట వెంకటరత్నం, పెనుగొండ వెంకన్న, గ్రామ మహిళా అధ్యక్షురాలు సంధ్య, ఎస్ కే మదర్, మస్తాన్, అజహరి, బ్రహ్మం, వీరలక్ష్మి గ్రామంలోని కాంగ్రెస్ కార్యకర్తలు, ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు

## 17న దండి భాస్కర్ 9వ వర్ధంతి



**ఖమ్మం రూరల్, నవభూమి, ఏప్రిల్ 14:** ఈ నెల 17న సిపిఐ నాయకులు.. సీనియర్ జర్నలిస్ట్ దండి భాస్కర్ 9వ వర్ధంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9 గంటలకు ఏదులాపురంలో గల స్మారక స్తూపం వద్ద వేడుకలు జరుగుతాయన్నారు. సిపిఐ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## మంత్రి పొంగులేటి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**ఖమ్మం నవభూమి బ్యూరో, ఏప్రిల్14:** రాజ్యాంగ నిర్మాత, సామాజిక సంస్కర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ వేడుకల్లో పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో నిరుపేద, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు



# విప్లవ ఉద్యమ అగ్రనేత ముక్తార్ పాషా

■ **15న కొత్తపేటలో భారీ స్థూపావిష్కరణ సభ**



**పాల్వంచ టౌన్ ఏప్రిల్ 14 నవభూమి ప్రతినిధి:** విప్లవ ఉద్యమ అగ్రనేత, ఐ ఎఫ్ టి యు జాతీయ ప్రధాన కార్యదర్శి ముక్తార్ పాషా స్థూపావిష్కరణ సభను జయప్రదం చేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించిన ఐఎఫ్టియు నాయకులు. 2020లో మహమ్మారి కరోనాతో భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎస్కే ముక్తార్ పాషా మృతి మృతిచెందారు. మరణానంతరం మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేటలో 55 అడుగుల స్థూపాన్ని నిర్మించారని అన్నారు. ఈ నెల 15న కొత్తపేట లో జరిగే స్థూపావిష్కరణ ను బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం పాల్వంచ నటరాజ్ సెంటర్లో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా నాయకులు మంకెన వెంకటేశ్వర్లు, కె. నరసింహారావు మాట్లాడుతూ ముక్తార్ పాషా విప్లవ ఉద్యమ అగ్రనేత కార్మిక వర్గ పక్షపాతి కార్మిక రంగంలో సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అనేక ఉద్యమాలకు ఆయన నాయకత్వం వహించాడని వారు చెప్పారు. విప్లవ ఉద్యమంలో కార్మిక రంగంలో తన పాత్రని మరువలేనిదని వారన్నారు. గోదావరిలోయ బొగ్గు గాని కార్మిక సంఘం, సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్ యూనియన్ ,పెంకు ఫ్యాక్టరీ ఫెడరేషన్ హమాలీ వర్కర్స్ యూనియన్ నిర్మాణంలో అనేక రంగాలలో తన పాత్ర ఉందని వారన్నారు. మరోపక్క బడుగు బలహీన వర్గాల కోసం ఆదివాసీల హక్కుల రక్షణ కోసం అనేక ఉద్యమాలు నిర్వహించి పోడు భూములను పంచిపెట్టి జైల్లో నిర్బంధాన్ని ఎదుర్కొన్నాడని వారన్నారు. పెంకు ఫ్యాక్టరీల కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో వారికి వేతనాలు పెంచడంలో, ఆదివాసీల జీవన ఆధారమైన తునికాకు సేకరణ చేయించడంలో రేట్లు పెంచడంలో ముందుండి పోరాటాలు నిర్వహించారని వారన్నారు. సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నిర్మాణంలో తనపాత్ర కార్మికులకు బ్యాంకు వేతనాలు రావడానికి ఎన్నో ఉద్యమాలు నిర్మించాడని, సింగరేణి యాజమాన్యంతో కొట్లాడి నిలబడ్డాడని వారన్నారు. కార్మిక ఉద్యమ నాయకుని మరణం మరువలేమని. నిరంతరం కార్మికుల కోసం కృషి చేసిన కామ్రేడ్ ముక్తార్ పాషా బహిరంగ సభకు కార్మికులు కర్షకులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు నిమ్మల భాస్కర్, నరసింహా రావు, వై.శ్రీను, కొమ్ము నాగేష్, మల్లేష్, రాజేష్, కృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

■ **రాష్ట్ర వైద్య ఆరోగ్య రవాణాశాఖ అధికారి తిరపయ్య**

**ఏన్కూరు నవభూమి, ఏప్రిల్ 14: –** అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య రవాణా శాఖ అధికారి బొర్రా తిరుపతయ్య కోరారు. తన సొంత గ్రామమైన తిమ్మారావుపేట గ్రామంలో తన సొంత ఖర్చులతో అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణాన్ని చేశారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సోమవారం తనకు చిన్నప్పటి నుంచి సలహాలు సూచనలు ఇచ్చి తాను రాష్ట్రస్థాయిలో ఉద్యోగం చేయడానికి కారణమైన ఆ గ్రామ పెద్ద, మాజీ సర్పంచ్ అయిన మోత్కూరి వెంకటేశ్వరరావు, సీతమ్మ దంపతుల చేతుల మీదుగా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేశారు. ఈ సందర్భంగా మోత్కూరు వెంకటేశ్వర మాట్లాడుతూ 1970 సంవత్సరం నుండి ఇప్పటివరకు ఈ గ్రామ అభివృద్ధికి తాను ఎంతో కృషి చేశానని అప్పటి విషయాలన్నీ గుర్తు చేశారు. ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహనీయుని విగ్రహ ఆవిష్కరణ తాను చేయటం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. అనంతరం బొర్రా తిరుపతయ్య మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో తొలి న్యాయశాఖ మంత్రిగా పనిచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక,ఆర్థిక తత్వవేత్త,రాజకీయ, ప్రజాస్వామ్య వ్యవస్థలకు దిక్సూచి అన్నారు. ప్రపంచ మేధావి అయిన అంబేద్కర్ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు.

తాను తిమ్మారావుపేట గ్రామంలో పుట్టడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. తాను ఇక్కడే పుట్టి ఇక్కడే చదువుకొని రాష్ట్రస్థాయిలో ఉద్యోగం చేయటానికి కారణమైన గ్రామ పెద్దలు మోత్కూరి వెంకటేశ్వరరావు దంపతులను శాలువాలతో సన్మానించారు.

అనంతరం సుమారు 80 వేల రూపాయలు విలువ చేసి ఆక్సిజన్ యంత్రాన్ని గ్రామానికి వితరణగా ఇచ్చారు. గ్రామ పెద్దల్ని,యువకుల్ని సన్మానించారు. ముఖ్యంగా గ్రామంలోని యువకులంతా మంచిగా చదువుకొని తల్లిదండ్రుల అభివృద్ధిని కాంక్షిస్తూ గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అనంతరం గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లమోతు భాస్కరరావు,తెప్పల సత్యం, అయోధ్య, గోపీనాథ్, గొంది రవి, ఇస్సన్నపల్లి నాగేశ్వరరావు, మేడ వెంకటి ,బోగిన బోయిన వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు









# ఇల్లెందు ప్రైవేట్ స్కూల్ మేనేజ్మెంట్స్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు







**ఇల్లెందు టౌన్ ఏప్రిల్ 14 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల అద్వర్యంలో సోమవారం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా, ఆ మహానీయుడుకి ఘనంగా నివాళులు అర్పించారు. స్థానిక సుభాష్ నగర్ వద్ద ఉన్న సరస్వతి హైస్కూల్ నందు జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన మరో కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య కి కూడా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్, ట్రస్మా రాష్ట్ర నాయకులు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మాంటిస్సోరి హైస్కూల్ డాక్టర్ సుధాకర్, సరస్వతి హైస్కూల్ నామా సుధాకర్, జవహర్ హైస్కూల్ వెంకటస్వామి, ప్రియదర్శిని హైస్కూల్ వి.మహేందర్, మాస్టర్ మైండ్ హైస్కూల్ జక్కుల సర్వేశ్వరరావు, ఎం ఆర్ జి హైస్కూల్ ఒంగూరి శ్రీను, ముకుందాపురం విశ్వశాంతి విద్యాలయం కరస్పాండెంట్ తుమ్మలపల్లి ప్రసాద్, స్వాతి స్కూల్ రామకృష్ణ, కొమరారం గ్రీన్ హుడ్ స్కూల్ సుధాకర్, అరుణోదయ స్కూల్ మంచాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా అంబేద్కర్ జయంతి



**ఏన్కూర్, నవభూమి, ఏప్రిల్ 14 :** రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను అన్ని పార్టీల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏనుకూరు, లింగన్నపేట పేట గ్రామా పంచాయతీలోని ఇందిరానగర్ కాలనీ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాలకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ సామాజికవేత్త నవ సమాజ నిర్మాత,ప్రపంచ దేశాలకు దిక్సూచి అయిన అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా యువకులు అంబేద్కర్ వివేకానంద లాంటి మహనీయుల ఆశయాలను తెలుసుకొని దేశాభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో వేముల కృష్ణ ప్రసాద్, మేడ ధర్మారావు, కొవ్వూరి నాగేశ్వరరావు, నిమ్మకంటి పుల్లారావు, పూర్ణ కంటి మైసరావు, పంతగాని నరేష్, నరుకుల వెంకటేశ్వర్లు, నల్లబోతుల రమేష్, వదినేపల్లి దర్గయ్య, చెరుకుమల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద శక్తుల నుంచి రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

- బడుగుల ఆశాజ్యోతి మానవ హక్కుల దిక్సూచి అంబేద్కర్
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు





**కొత్తగూడెంఏప్రిల్ 14 నవభూమి ప్రతినిధి:** దేశాన్ని పాలిస్తున్న మతోన్మాద శక్తులతో రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, ఈ శక్తుల నుంచి రాజ్యాంగాన్ని, దేశాన్ని పరిరక్షుచుకునే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని ఎమ్మెల్యే,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. నవభారత రాజ్యంగా నిర్మాత, భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమవారం సిపిఐ జిల్లా కార్యాలయం, పోస్టాఫీసు సెంటర్, బాబు క్యాంపు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం తదితర ప్రాంతాల్లో అంబెడ్కర్ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడారు. రాజ్యాంగం ద్వారానే సాంఘిక అసమానతల్ని రూపుమాపాలని అంబెద్కర్ తెలిపాడని, సోషలిజం కోసం ఆయన కలలు కన్నారన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని విస్తృతంగా సమాజంలోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బడుగు, బలహీన వర్గాలకు, మానవ హక్కులకు అంబెద్కర్ దిక్సూచి అంబెద్కర్ అని, ఆయన ఆలోచనా విధానాన్ని అడ్డుకునేందుకు మతోన్మాదులు కుట్ర పన్నుతున్నారని, ముఖ్యంగా దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలు, మైనార్టీలు, స్త్రీలకు అంబేద్కర్ హక్కులు సాధించిపెట్టారని, ఐతే వీరికి రాజ్యాధికారం వస్తే మాటలు సాగవని మతోన్మాద భావజాలం కలిగిన వారు అణగదొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. బావితరాలకు మార్గదర్శకుడైన అంబేద్కర్ ఆశయాల సాధనకోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని, ఆయన ఆశయాలకు అనుగుణగా కుల వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రభుత్వాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, జి వీరస్వామి, వాసిరెడ్డి మురళి, వట్టికొండ మల్లికార్జున్ రావు, భూక్య దస్రు, జక్కుల రాములు, భూక్య శ్రీనివాస్, ఎస్ కె ఫహీమ్, ధనలక్ష్మి, కె రత్నకుమారి, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, కిష్టాఫర్, బత్తుల సురేష్, నేరెళ్ల రమేష్, ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, పి సత్యనారాయణాచారి, దుర్గ, బండి నర్సింహా, నూనావత్ గోవిందు, జె గట్టయ్య, మూడు గణేష్, షాహీన్, విజయలక్ష్మి, షమీమ్, ధనలక్ష్మి, మేదిని లక్ష్మి, లక్ష్మీనారాయణ, మాతంగి లింగయ్య, పి ప్రశాంత్, కృష్ణయ్య, జహీర్, దాట్ల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు






# ఆధునిక భారత నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ :యంఏ రజాక్

- అహలే సున్నత్వల్ జామాత్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**కొత్తగూడెం ఏప్రిల్ 14 నవభూమి ప్రతినిధి:** బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను అహలే సున్నత్వల్ జామాత్ (ఏ.యస్.జే) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రకాష్ నగర్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు మహమ్మద్ కరీం ఖాద్రీ అధ్యక్షతన జరిగిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ఏ.యస్.జే చైర్మన్ యం.ఏ.రజాక్ ముఖ్య అతిథిగా హాజరై బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చైర్మన్ రజాక్ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వలనే ఈ దేశం లో ప్రజలందరికీ సమానత్వం వచ్చిందని, నేడు దేశాన్ని పాలిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా, రాజ్యాంగ విరుద్ధంగా మైనార్టీలను ఈ దేశంలో రెండవ శ్రేణి పౌరులుగా చూపించే కుట్రలో భాగంగానే వక్ఫ్ సవరణ బిల్లు ను రాజ్యాంగానికి విరుద్ధంగా సవరించిందని, బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అపహాస్యం చేసే విధంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం చట్టలను చేస్తుందని మండిపడ్డారు. బాబా సాహెబ్ అందించిన రాజ్యాంగ స్ఫూర్తితో రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు ఎంతటి పోరాటానికైన సిద్ధంగా ఉన్నామని రజాక్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కరీం ఖాద్రీ, ఉపాధ్యక్షులు మహమ్మద్ గౌస్ మోహినుద్దీన్, ప్రదాన కార్యదర్శి షేక్ యఖుబ్ ఖాద్రీ, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ అన్వర్ పాషా, మహమ్మద్ హుస్సేన్ ఖాన్, జిల్లా ట్రేజరర్ సయ్యద్ యఖుబ్ ఉద్దీన్, సెక్రటరీ జనరల్ మహమ్మద్ అలీం ఉద్దీన్, యూత్ వింగ్ అధ్యక్షుడు షేక్ నయీమ్, మహమ్మద్ ఉస్మాన్, అడ్వకేట్ మహమ్మద్ సాదిక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలి

- భారతదేశానికి అందించిన రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచింది
- బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మంచర్ల మోహన్ రావు

**రాజేంద్రనగర్ నవభూమి-** ఏప్రిల్ 14. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు ముందడుగు వేయాలని శంషాబాద్ మండల టిఆర్ఎస్ అధ్యక్షులు మాచర్ల మోహన్ రావు అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. మోహన్ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రశ్నించే తత్వం నేర్చుకోవాలి, అంబేద్కర్ సూచించిన బాటలోని నడవాలన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు స్వేచ్ఛగా జీవిస్తున్నారంటే దానికి కారణం బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ బి సతీష్ కుమార్ , ప్రధాన కార్యదర్శి గౌస్ పాషా, చిన్న గండు రాజేందర్, త్రినేత్ర ఫౌండేషన్ చైర్మన్ మాడపాటి పరమేశ్వరి, నాయకులు రాచమల్ల జయసింహ, కుమ్మరి రాజు, రాఘవేందర్ రెడ్డి, జగ్గయ్య, మహేష్ యాదవ్, శ్రీశైలం పటేల్, గోపాల్, పరమేష్ యాదవ్, గుంటి చరణ్ ,యాదయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

శంషాబాద్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా శంషాబాద్ లోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఆస్పత్రి సూపరిండెంట్ వైద్యులు డాక్టర్ దుర్గాలత ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ని పురస్కరించు కొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# అంబేద్కర్ అవతార పురుషుడు

■ వాడ వాడలా అంబేద్కర్ జయంతి వేడుకలు

■ ఆశయాలను సాధించడమే ఆయనకు సమర్పించే నిజమైన నివాళి

**ఖమ్మం రూరల్, నవభూమి, ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు, అవతార పురుషుడని పలువురు వక్తలు కీర్తించారు. సోమవారం ఖమ్మం రూరల్, ఏదిలాపురం మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, అంబేద్కర్ విగ్రహాల వద్ద, తదితర ప్రధాన సెంటర్లలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆరింపుల గ్రామంలో యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్ళపల్లి మోహన్ రావు, కామంచికల్, తెల్లారుపల్లి, మద్దులపల్లి, చింతపల్లి, జలగం నగర్, కాచిరాజు గూడెం, ఎం వెంకటాయపాలెం గ్రామాలలో సిపిఎం, కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఉరడి సుదర్శన్ రెడ్డి, నంద్ర ప్రసాద్, నందిగామ కృష్ణ, తోట పెద్ద వెంకటరెడ్డి, నాగేశ్వరరావు, భూక్య నాగేశ్వరరావు, కెవిపిఎస్ నాయకులు పాపిట్ల సత్యనారాయణ, ఉప్పలయ్య, పగిడిపల్లి వెంకట్రావు, దరిపల్లి విద్యాసంస్థల అధినేత, దరిపల్లి అనంతరాములు కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ కుమార్, మహాత్మా గాంధీ యూనివర్సిటీ అసోసియేషన్ ఫైనల్ సెక్రటరీ సాయికృష్ణ, సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, రెయిన్బో సంస్థ హైదరాబాద్ ఆర్గనైజింగ్ సెక్రటరీ





మల్లెల మాధవరావు, వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ భువనగిరి చైర్మన్ దారిపల్లి నవీన్ కుమార్ తదితరులు పాల్గొని అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల బానిస సంకెళ్లను తెంచి, దేశ ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సమాన హక్కులను రాజ్యాంగం ద్వారా కల్పించిన మహెూన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాంగంలో కల్పించారని అన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, అంబేద్కర్ను ఆదర్శంగా తీసుకొని సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతూ సమాజ సేవలో ముందుండాలన్నారు. కార్యక్రమంలో ఆరంపల్లి యూత్ నాయకులు పి రాజీవ్, పి భరత్, పి రమేష్ బాబు, పి సురేష్, సిహెచ్ వెంకటరమణ, అశోక్, ప్రేమ దాసు, సిఐటియు మండల నాయకుల సుబ్బయ్య, దేవుజి, నరేష్, పాషా, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు







**కొత్తగూడెం ఏప్రిల్ 14 నవభూమి ప్రతినిధి:** భారత రాజ్యాంగ నిర్మాత,దళిత హక్కులకు మార్గదర్శకుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బాబాసాహెబ్ చిత్రపటానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాల్యం నుండే కులవ్యవస్థను ఎదుర్కొంటూనే ఉన్నత విద్యను అభ్యసించి ఒక ప్రముఖ భారతీయ న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘసంస్కర్తగా అంబేద్కర్ ఎదిగారని, అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని,విదేశాలలో విద్యను అభ్యసించి ప్రపంచ దేశాలు ఆశ్చర్యపడేలా అతి పెద్ద ప్రజస్వామ్య భారత రాజ్యాంగాన్ని తన ఆద్వర్యంలో రచించి దిశానిర్దేశం చేశారని అన్నారు. స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచి నేటి యువతకు అదర్శంగా నిలిచిన మహానీయుడని కొనియాడారు.డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం మనమంతా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ఎస్బి ఇన్స్పెక్టర్స్ నాగరాజు, శ్రీనివాస్, సీఐలు వెంకటేశ్వర్లు, కరుణాకర్, రమేష్, శివ ప్రసాద్, ఆర్ఐలు సుధాకర్, శనరసింహారావు, లాల్ బాబు మరియు ఎస్సైలు నరేష్, రమణా రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కింద్లి రూరల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి


**ఎర్రుపాలెం, నవభూమి, ఏప్రియల్ 14 :** మండల పరిధిలోని బంజర గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను కింద్లి రూరల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు వి అనూష ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటాన్ని పూలమాలలతో అలంకరించి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అనూష మాట్లాడుతూ అత్యున్నత విద్యావేత్త, అసమానతపై పోరాడిన ధీరోదాత్త,సకల జనుల సంక్షేమం కోరిన సామాజిక వేత్త, భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ కీలక భూమిక పోషించిరని అన్నారు. అణగారిన వర్గాల జీవితాల్లో అంబేద్కర్ వెలుగులు నింపారని కొనియాడారు.కుల వివక్ష నిర్మూలనలో ఆయన కృషి మరువ లేనిదని తెలిపారు.తమకింద్లివెల్ఫేర్ సంస్థ ఆధ్వర్యంలో కులవివక్ష,అంటరానితనంపై ప్రత్యేకకార్యక్రమాలు నిర్వహించిప్రజలను చైతన్యం చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్య క్రమంలో ధరావత్ వెంకటేశ్వర్లు,రంగా, దేవానాయక్,రామకృష్ణ,పంతులు,సొసైటీ సభ్యులు రమేష్,పుల్లారెడ్డి,కనకవల్లి తదితరులు పాల్గొన్నారు.




## మల్లారం మంచి మనిషి వాసిరెడ్డి

# నివాళులు అర్పిస్తున్న ప్రముఖులు









**మణుగూరు ఏప్రిల్ 14 నవభూమి ప్రతినిధి:** మణుగూరు ఏరియా పినపాక మండలం మల్లారం గ్రామంలో పెద్ద మనిషిగా, మంచి మనిషిగా పేరున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసిరెడ్డి సాంబశివరావు (78) వృద్ధాప్యంలో ఈనెల 12వ తేదీన మరణించారు. ఆయన మరణవార్త తెలిసి సుదూర ప్రాంతాల నుండి కూడా అనేక మంది ప్రముఖులు వచ్చి ఆయన చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పిస్తున్నారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మణుగూరు ఏరియాలో ప్రముఖ సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు బి. అయోధ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరు బ్రహ్మయ్య, ఖమ్మంలో ప్రముఖ కిడ్నీ వైద్యులు గురునాథరావు, పినపాక నియోజకవర్గ నాయకులు ఎస్ పుల్లారెడ్డి, జిల్లా మహిళా సంఘం కార్యదర్శి జ్యోతి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసిరెడ్డి చలపతి రావు, టైమ్స్ ఆఫ్ ఇండియా సీనియర్ జర్నలిస్ట్ శివకుమార్, ఇండియన్ ఎక్స్ ప్రెస్ సీనియర్ జర్నలిస్టు మహేష్ తదితరులు నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. వాసిరెడ్డి సాంబశివరావు కుమారుడు వాసిరెడ్డి ప్రకాష్ ఖమ్మంలో ప్రముఖ బిల్డర్, ఆయన ఒక అల్లుడు నారా సుబ్రహ్మణ్యేశ్వర రావు వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా కు స్టేట్ సెక్రటరీ, ది పయనీర్ ఇంగ్లీష్ దినపత్రిక స్టేట్ బ్యూరో చీఫ్ గా పనిచేస్తున్నారు. ప్రముఖులంతా వారిని పలకరించి తమ సానుభూతిని తెలియజేస్తున్నారు

## టెంపుల్ బస్ స్టాప్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

■ బిజెపి పార్టీ నాయకులు ఎన్. గురు ప్రసాద్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సంబరాలు

**కూకట్‌పల్లి, ఏప్రియల్14, నవభూమి ప్రతినిధి :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కూకట్పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ లోని టెంపుల్ బస్ స్టాప్ వద్ద బిజెపి పార్టీ114 డివిజన్ కన్వీనర్ ఎన్. గురు ప్రసాద్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాస్ రావు, బిజెపి కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు లు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన భారత రాజ్యాంగానికి ప్రధాన రూపశిల్పి, స్వతంత్ర్య భారతదేశంలో మొట్ట మొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, దేశంలోనే ప్రముఖ న్యాయనిపుణుడి గా, ఆర్థికవేత్తగా, సంఘ సంస్కర్తగా అంబేద్కర్ ఎంతో ప్రసిద్ధిగాంచారని గుర్తుచేశారు. అంబేద్కర్ మహెూన్నతమైన వ్యక్తి అని, పేద, బడుగు బలహీనులకు రాజ్యాంగ పరంగా అనేక చట్టాలు తెచ్చి వారి అభ్యున్నతికి కృషి చేశారన్నారు. సామాజిక న్యాయం కోసం జరిగే సమరశీల పోరాటాలపై చెరగని ముద్రవేసిన బి.ఆర్.అంబేడ్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, దళిత సంఘాల నాయకులు, అంబేద్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకుందాం

## అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం



**జూలూరుపాడు,ఏప్రిల్ 14 (నవభూమి ప్రతినిధి)** భారత రత్న అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం సి పి ఎం పార్టీ కార్యాలయంలో కొండపల్లి శ్రీధర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి అన్ని పార్టీల నాయకులు హాజరయ్యారు. మంగిలాల్ (కాంగ్రెస్)(బిఆర్ఎస్) లకావత్ గిరిబాబు (బిఆర్ఎస్)జి వెంకటేశ్వర్లు (సిపిఐ)వై నరేష్(సిపిఎం)జె కృష్ణ(మాస్ లైన్)వి రమేష్(న్యూ డెమోక్రసీ) తదితరులు పాల్గొని ప్రసంగించారు.వక్తలు మాట్లాడుతూ ఆయన రచించిన రాజ్యాంగం ప్రమాదంలో పడిందని దానిని కాపాడుకోవలసిన బాధ్యత మనందరి పై వుందని అన్నారు.ప్రపంచ దేశాలలో భారత రాజ్యాంగం ఎంతో గొప్పదని స్వాతంత్రం,ప్రజాస్వామ్యం,లౌకిక తత్వం కలిగి ప్రతి పౌరునికి భావ ప్రకటన స్వేచ్ఛను ప్రసాదించిందని దాని స్ఫూర్తి భంగాపరుస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల హక్కులను కాలరాసే కుయుక్తులు పన్నుతున్నారని అన్నారు. భారత రాజ్యాంగం కనుమరుగయ్యే పరిస్థితి దాపురించిందని దానిని కాపాడడానికి కంకణ బద్దులౌదామని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు ఘన నివాళి

**బూర్గంపాడు ఏప్రిల్ 14 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం పాత సారపాక లో ప్రెస్ క్లబ్ ఆఫ్ మన బూర్గంపాడు వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆయన134 జయంతి సందర్భంగా పూలమాలవేసి సభ్యులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ భారత దేశ రాజ్యాంగ నిర్మాత, సమాజంలోని అసమానతలు తొలగిపోవడానికి ఎనలేని కృషి చేసిన గొప్ప దార్శనికులు, భారతరత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా దేశానికి ఆ మహనీయుడందించిన సేవలను స్మరించుకుంటూ, ఆయన సేవలు స్మరించుకున్నారు. ఘన నివాళులు అర్పించారు. నేడు సామాన్యుడి సైతం రాజ్యాంగ లో హక్కులను పొందుతున్నారంటే అది ఆయన పెట్టిన భిక్షేనని అన్నారు. ఆయన ఆశయాలను సాధించేందుకు పనిచేయాలని, ఆయన స్ఫూర్తిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి చంద్రశేఖర్, ఆదినారాయణ పి రవి, రమేష్ సాయిబాబా, రామకృష్ణ, ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు



# అంబేద్కర్ ఆశయాలను నేరవేర్చేలా ఉన్నత స్థాయికి ఎదగాలి

- టిజిఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు
- జిజెఎల్ఏ ఆధ్వర్యంలో ఎప్ సెట్ కోచింగ్ ప్రారంభం







**ఖమ్మం ఏప్రిల్ 14 నవభూమి ప్రతినిధి:** ప్రభుత్వ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ (జిజెఎల్ఏ) ఆధ్వర్యంలో ఖమ్మం లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో కలెక్టర్ ఆదేశాల మేరకు డిఐఈఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ఎప్ సెట్ కోచింగ్ బాలుర సెంటర్ నందు అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టిజిఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడినారు. అంబేద్కర్ ఆశయాలను నేరవేర్చేలా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.







ఈ కార్యక్రమంలో డిఐఈఓ రవి బాబు మాట్లాడుతూ ఈ ఉచిత ఎప్ సెట్ కోచింగ్ ను విద్యార్థులు చక్కగా వినియోగించుకుని మంచి ర్యాంకులు పొందాలని కోరారు. జిజెఎల్ఏ అధ్యక్షులు ప్రమీల మాట్లాడుతూ అంబేద్కర్ కన్న కలలను సాకారం చేయాలంటే అది విద్యతోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజిఓ జిల్లా కార్యదర్శి వేల్పాద్రి, కోశాధికారి శేషుప్రసాద్, ప్రిన్సిపాల్స్, లెక్చరర్లు, టిజిఓ, టి ఎన్ జీ ఓ సంఘాల బాధ్యులు ఎప్ సెట్ కోఆర్డినేటర్, జిజెఎల్ఏ సెక్రెటరీ నాగేశ్వరావు, జయ ప్రకాష్, అనిత, రామయ్య, సంఘ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డిసిబి మేనేజర్ శివ కుమార్ ఉచిత నోట్ బుక్స్ ను ఏలూరి శ్రీనివాసరావు చేతుల మీదుగ బాలురకు, బాలికలకు పంపిణీ చేసినారు. వారికి విద్యార్థుల తరుపున, జిజెఎల్ఏ తరుపున ధన్యవాదాలు తెలియజశారు.

# కొత్తగూడెం ఏరియాలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

**కొత్తగూడెం / రుద్రంపూర్ ఏప్రిల్ 14 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం ఏరియా పరిధిలోని మార్కెట్ ఏరియా రుద్రంపూర్ లో తేదీ సోమవారం భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సింగరేణి ఎస్సి, ఎస్టి అసోసియేషన్ లైసన్ ఆఫీసర్స్, అసోసియేషన్ సభ్యులు, పెద్ద మొత్తంలో హాజరైన అంబేద్కర్ అభిమానులు పూలమాలలతో అలంకరించారు. అదే విధంగా కొత్తగూడెం ఏరియాలోని అన్ని గనులు మరియు డిపార్ట్మెంట్లలో భారతరత్న బాబాసాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం రుద్రంపూర్ మార్కెట్ ఏరియా లోని సెంట్రల్ ఫంక్షన్ నిర్వహించారు. జీ ఎం ముందుగా కేక్ కట్ చేసి అందరికీ భారతరత్న బాబాసాహెబ్ డా. బిఆర్ అంబేద్కర్ 134 వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. డా. బిఆర్ అంబేద్కర్ ముందుచూపుతో రచించిన రాజ్యాంగాన్ని ఇప్పటికీ మనం పాటింటించటం ఆయన గొప్పతనమన్నారు. బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కన్న కలలను సాకారం చేసే విధంగా అందరం సమానత్వం పాటిస్తూ కలిసి కట్టుగా నడుచుకుందామని, అప్పుడే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళి అని అన్నారు.వ్యాస రచన పోటీలలో పాల్గొన్న విద్యార్థులలో ఉత్తమ వ్యాస రచనలను ఎంపిక చేసి వారికి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్.టి లైసన్ ఆఫీసర్ బి.రామదాసు, కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ కే.రాములు, ఐఎన్‌టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్, ఏరియా సిఎంఓఏఐ ప్రెసిడెంట్





ఎం.వి. నరసింహ రావు, ఎస్ ఓ టు జిఎం జీ.వి. కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవ రావు, ఇన్చార్జ్ (సివిల్) పి.అచ్యుతరామయ్య, ఎస్సి అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ బి.వెంకట స్వామి, ఎస్టి అసోసియేషన్ సెక్రటరీ వి.హీరాలాల్, ఎస్.టి. అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దారా భీమయ్య, ఎస్.సి, ఎస్.టి అసోసియేషన్ బ్రాంచ్ సెక్రెటరీ ఆర్.సురేష్, డిజిఎం (ఐఈడి) ఎన్.యోహాన్, ఎస్ఓఎం ఎన్విరాన్మెంట్ తోట సత్యనారాయణ, ఇన్చార్జ్ క్వాలిటీ మదన్మోహన్, ఎంవిటీసీ మేనేజర్ జి లక్ష్మణ్, మేనేజర్ జికేఓసి మురళి, ఇంచార్జ్ ఆర్ సి హెచ్ పి ఎస్.కే. కరిముల్లా, సీనియర్ పిఓ ఎం. మురళి, ఏరియా ఎస్టేట్స్ ఆఫీసర్ బి.తౌరియా, అధికారులు బి శంకర్, లింగ, ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా అంబటి మౌనిక వ్యవహరించారు వందన సమర్పణ ధారా కావ్య చేశారు, సేవ కో ఆర్డినేటర్ సాగర్, అంబేద్కర్ విగ్రహ ఫౌండర్ గుడెల్లి యాకయ్య, సరిగంటి శ్రీనివాస్, గోడ రమేష్, యూసఫ్, సేవా సెక్రెటరీ వై. అనిత,ఇతర అధికారులు, కార్మిక నాయకులు మరియు అధిక సంఖ్యలో అంబేద్కర్ గారి అభిమానులు పాల్గొని జయప్రదం చేశారు.



## బిజెపి ఆధ్వర్యంలో అంబేద్కర్ 134వ జయంతి



**బూర్గంపాడు ఏప్రిల్ 14 నవభూమి:** మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పూలమాలవేసి కార్యక్రమం జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి మండల అధ్యక్షుడు బి సాయి శీను మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చాలని రాజ్యాంగం రాసిన అంబేద్కర్ ఎంతో జ్ఞానవంతుడు వివేకవంతుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని అందరూ అంబేద్కర్ బాటలో నడవాలని అంబేద్కర్ అందరూ వాడని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బి. సాయిశ్రీను, కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి ఏనుగుల వెంకట్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ నెంబర్ చుక్కపల్లి బాలాజీ, జిల్లా కార్యదర్శి కేసగాని శ్రీనివాస్ గౌడ్, యువమోర్చ ఉపాధ్యక్షులు దుప్పటి సురేష్, మాజీ మండల అధ్యక్షులు గడ్డం సతీష్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు వెలిశెట్టి రామారావు, మండల ప్రధాన కార్యదర్శి రవి పటేల్ పాల్గొన్నారు

## మాల మహానాడు ఆధ్వర్యంలో, అంబేద్కర్ జయంతి సందర్భంగా అన్నదానం

**భద్రాచలం ఏప్రిల్ 14 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం అంబేద్కర్ సెంటర్లో ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని స్థానిక అంబేద్కర్ సెంటర్లో మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్రాజ్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు, భద్రాచలం రవాణా శాఖ ఇన్స్పెక్టర్ వెంకట పుల్లయ్య హాజరయి కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజు మాట్లాడుతూ భారతదేశానికి ఓ గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు ప్రపంచ మేధావి నిమ్న వర్గాల ఆశా కిరణం అంబేద్కర్ ఆయన జయంతి ఉత్సవాలను స్థానిక అంబేద్కర్ సెంటర్లో జరుపుకున్నందుకు చాలా సంతోషంగా ఉంది, మునుముందు ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్తామని అన్నారు. ఈ యొక్క కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు సరెళ్ళ నరేష్ , వెంకటేష్, శ్రీను దేగల వంశీ, దేగల శివ, దేగల పద్మారావు బుయ్యన వీరబాబు, బర్ల రామకృష్ణ, తుమ్మల రాణి, సుహాసిని, సత్యవతి, జయమ్మ, దుర్గ, రాణి, వెంకటమ్మ, శేషమ్మ, అల్లాడి జయరాజు, సన్నీ,మున్నా సందీప్,జస్వంత్, తదితరులు పాల్గొన్నారు





## పేరాయిగూడెం గ్రామపంచాయతీలో వయోజన విద్యా కార్యక్రమం







**అశ్వారావుపేట టౌన్ ఏప్రిల్ 14 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం గ్రామాలలో అక్షరాస్యతను ప్రోత్సహించేందుకు లిటరసీ ఇండియన్ ట్రస్ట్ ద్వారా నిర్వహించిన వయోజన విద్యా కార్యక్రమం అశ్వారావుపేట మండలం పే రాయిగూడెం గ్రామపంచాయతీలో ప్రారంభమైంది. లిటరసీ ఇండియా లార్డ్స్ సంస్థ ప్రాజెక్ట్ ఆఫీసర్ డేవిడ్ బ్రెయినాడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ డేవిడ్ బ్రెయినాడ్ మాట్లాడుతూ అక్షరాస్యత హక్కు అందరికీ సమానమే ముఖ్యంగా మహిళలు విద్యను అభ్యాసించి , సమాజంలో అగ్రగామిగా ఎదగాలి అదేవిధంగా ఎవరు చదువలేని వారిగా ఉండకూడదు అన్నారు. చదువు ఎందుకు అవసరం వివరించారు. మహిళలు విద్యను పొందుతే ఆ కుటుంబాలకు ఎంత ప్రయోజనకరము ప్రత్యేకంగా వివరించారు. కార్యక్రమంలో వయోజన విద్య ఉపాధ్యాయులు తడికమళ్ళ సోమరాజు గ్రామస్తులు గ్రామ పెద్దలతో కలిసి వయోజన విద్యను ముందుకు తీసుకువెళ్లేందుకు పలకలు పుస్తకాలు పంపిణీ చేశారు. గ్రామస్తులు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన లిటరసీ లార్డ్ సంస్థ వారికి ప్రాజెక్ట్ ఆఫీసర్ డేవిడ్ బ్రెయినాడ్, లిటరసీ ఉపాధ్యాయులు సోమరాజుకి ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమం గ్రామంలో ఉపయోగపడుతుంది అని రాబోయే రోజులలో ప్రజలను ఆలోచన విధానంలో ముందుకు తీసుకు వెళ్లేందుకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని గ్రామస్తులు తెలియజేశారు

## తెలంగాణ భవన్‌లో ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**ఖమ్మంనగరం, నవభూమి, ఏప్రిల్14:** ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆదేశాల మేరకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి తెలంగాణ భవన్, జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం, ఖమ్మంలో ఈ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్ రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వరరావు హాజరయ్యారు. వారి సమక్షంలో ఈ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ, "డాక్టర్ అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లే విధంగా ప్రతిజ్ఞలు చేశారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా చేసిన కృషి, సమానత్వం కోసం చేసిన పోరాటం, సామాజిక న్యాయం కోసం చేసిన సేవలు, సమాజంలో సమానత్వం, విద్యా ప్రాధాన్యత, మరియు సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన మార్గంలో నడవాలని ప్రతిజ్ఞ చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పడినందుకు ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు.

కెసిఆర్ పాలన లో అంబేద్కర్‌పై ఉన్న గౌరవం ప్రత్యేకమైనది. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించి, సచివాలయానికి ఆయన పేరు పెట్టడం ద్వారా ఆయనకు గౌరవం తెలిపింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, వాచేపల్లి లక్ష్మారెడ్డి, మాజీ జడ్పీటీసీ వర ప్రసాద్, సీనియర్ నాయకులు ఉప్పల వెంకటరమణ, బిచ్చాల



తిరుమలరావు, తాళ్లూరి జీవన్, ముత్యాల వెంకటప్పారావు, తోట రామారావు, బంక మల్లయ్య, కోటి అనంత రాములు, మొరం పాపారావు, మొండితోక జయకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, జర్పుల లక్ష్మణ్ నాయక్, మద్దెల విజయ్, ఉద్యమకారులు పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, కోడిరెక్క ఉమాశంకర్, బురాన్, నెమలికొండ వంశీ , నాయకులు మేకల ఉదయ్, చీకటి రాంబాబు, పాల్వంచ రాజేష్, కృష్ణ ప్రసాద్, కృష్ణ రావు, జమీల్, షారుక్, పేరం వెంకటేశ్వర్లు, ఎస్.కే పాషా, అక్కినేపల్లి వెంకన్న, మట్ట వెంకటేశ్వరరావు, శీలం రవికుమార్, నారపాటి రమేష్, వేంపేట్ ఉపేందర్, గడ్డి కొప్పుల నాగరాజు, చుంచు నారాయణ, బానోత్ వీరన్న మరియు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# అన్నపురెడ్డిపల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





**అన్నపురెడ్డిపల్లి ఏప్రిల్ 14 నవభూమి:** మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతదేశ ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాపితం చేసిన మహోన్నతుడు మహానుభావుడు ప్రపంచ మేధావి, భారత రత్న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకల కి స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ సి హెచ్ చెంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆ మహనీయున్ని స్మరించుకొని, చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు. మండలలోని వివిధ రకాల పార్టీ నాయకులు, అనుబంధ సంఘాలు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా అంబేద్కర్ జయంతి వేడుక

**ములకలపల్లి ఏప్రిల్ 14 నవభూమి:** మండల పరిధిలోని తిమ్మంపేట గ్రామం నందు అంబేద్కర్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త, పాత్రికేయులు పోతుగంటి క్రాంతి మాట్లాడుతూ కుల వివక్షపై ఇంకా ప్రజలు అవగాహన పెంచుకోవాలని ఇంకా భారతదేశంలో దళిత స్త్రీలపై అరాచకాలు జరుగుతూనే ఉన్నాయని వాటి గురించి ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని తెలియజేశారు. రాజ్యాంగం ప్రకారం ప్రతి ఒక్కరు సమానమేనని ఈరోజు ఏ మంత్రైన రాజ్యాంగం మీద ప్రమాణం చేసి తమ బాధ్యతలు నిర్వహించే విధంగా రాజ్యాంగం రూపొందించుకుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘ నాయకులు గౌరీ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇంకా దళిత గిరిజన యువకులపై దాడులు జరుగుతూనే ఉన్నాయని, ఇంకా మనం తెలుసుకోకపోతే చాలా ప్రమాదాలు జరిగా అవకాశం ఉందని ప్రతి ఒక్కరు కూడా రాజ్యాంగంలోని హక్కులు గురించి తెలుసుకోవాలని తెలియజేశారు. అలాగే తిమ్మంపేట కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు శేషమఠం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మణిపూర్‌లో జరిగిన సంఘటన మర్చిపోకముందే దళితులపై ఇంకా ఎన్నో అరాచకాలు జరుగుతూనే ఉన్నాయని వీటిని తెలుసుకొని మనం ప్రశ్నించకపోతే ఇంకా చాలా కోల్పోయే అవకాశం ఉందని తెలియజేశారు. ముఖ్యంగా దళిత స్త్రీలకు భద్రత లేకుండా జరుగుతుందని, స్త్రీలపై అనేక అఘాయిత్యాలు ఇంకా చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు పోతుగంటి క్రాంతి, తెలంగాణ గిరిజన సంఘ నాయకులు గౌరీ నాగేశ్వరరావు,తిమ్మంపేట గ్రామ కమిటీ కాంగ్రెస్ అధ్యక్షులు శేషమట్ట వెంకటేశ్వరరావు, ఎంఎల్ పార్టీ నాయకులు పుప్పాల నాగేశ్వరరావు, తాండ్ర శ్రీనివాసరావు అలాగే దళిత అంబేద్కర్ జ్ఞాన వారసులు రాయల రాఘవులు, రాయల చంద్రం, రాయల రాములు, రాయల రమేష్ యువకులు, ఆడవారు పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు





# ఐటిడిఏ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

■ **పాల్గొన్న ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి**





**భద్రాచలం ఏప్రిల్ 14 నవభూమి ప్రతినిధి:** భారత రాజ్యాంగ రూపశిల్పి, న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా భారతీయులకు పరిచయం అవసరం లేని పేరు అంతకంటే మిన్నగా రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చరిత్ర ఉన్నంతకాలం భారతీయుల గుండెల్లో పదిలంగా ఉంటుందని, ఆయన ఎవరో కాదు భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని ఐటీడీఏ యూనిట్ అధికారుల సమక్షంలో ఆయన బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ, దళితులు, మహిళలు, కార్మికుల, కర్షకుల, అణగారిన వర్గాల హక్కుల కోసం సామాజిక ,ఆర్థిక, సాధికారత కోసం జీవితాంతం తపించి ఆలు పెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ అని, దేశంలో అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాలు, తదితర వర్గాలకు సమన్వయం జరిగేలా అంటరానితనంపై ఆయన పూరించిన సమర శంఖం నేటికి అగ్ర జ్వాలలు పేళ్ళు బూకుతునే ఉందని ,దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం, ఆలు పెరగని పోరాటం చేసిన మహనీయుడని, దళితుల పట్ల నాడు ఉన్న వివక్షల రూపుమాపేందుకు అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిదని ఆయన అన్నారు. కులాలు అనేది మనం సృష్టించుకున్నామని, ఎన్ని ప్రభుత్వాలు మారినా అంబేద్కర్ ఆశయాలు ఎవరు మార్చలేరని, బడుగు బలహీన వర్గాల హక్కులకు ఎలాంటి అవరోధాలు కలగ కూడదనే ఉద్దేశంతో వారికి కచ్చితమైన సర్వసత్తాక సార్వభౌమాధికారాన్ని దక్కించుకునేందుకు భరోసాని, భవిష్యత్తు ఇచ్చేలా తన ఆరోగ్యం ను లెక్కచేయకుండా భారత రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు శ్రమించి రూపొందించిన మార్గదర్శకుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని, ప్రతి ఒక్కరు మంచిగా చదువుకొని వృద్ధిలోకి రావాలని, చదువే మనిషికి మూడో నేత్రమని ఆయన పేర్కొన్నారు. అంబేద్కర్ ఈ దేశంలో జన్మించడం భారతజాతి చేసుకున్న అదృష్టమని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని గిరిజన ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థినీ విద్యార్థులు ఆయన చూపిన మార్గంలో నడవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎస్ డి సి రవీంద్రనాథ్, ఏ సి ఎం ఓ రమణయ్య, డీఎస్ఓ ప్రభాకర్ రావు, డి ఈ హరీష్, జీసీడిఓ అలివేలు మంగతాయారు, మేనేజర్ ఆదినారాయణ, ఐటీడీఏ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోరంపల్లి బంజర అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**బూర్గంపాడు ఏప్రిల్ 14 నవభూమి:** బూర్గంపాడు మండలం మోరంపల్లి బంజర్ గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో నాయకులు అధికారులు ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శనగ వెంకటేశ్వర్లు సింగరేణి రిటైర్డ్ మేనేజర్ మాట్లాడుతూ అంబేద్కర్ అణగారిన వర్గాల జీవితాలలో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. అంబేద్కర్ చిన్నతనం నుంచి ఏ రకంగా కష్టపడి చదివి ఒక ఉన్నతమైన స్థాయికి ఎదిగాడో అలాగే రాజ్యాంగాన్ని రాయటానికి తన అంత శ్రమ పడ్డాడో రాజ్యాంగం ద్వారా ప్రజలకు ఎటువంటి హక్కులు కలిగాయో అంబేద్కర్ గొప్పతనాన్ని అంబేద్కర్ సాధించిన విజయాలను నేటి సమాజంలో అందరూ రాజ్యాంగాన్ని రాజ్యాంగ బాటలో నడవాలని రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కుల్ని ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలో చక్కగా వివరించడం జరిగింది. ఈ సందర్భంగా మేడం లక్ష్మణ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఒక ఆయుధమని అంబేద్కర్ ఒక శక్తిని అంబేద్కర్ ఒక జ్ఞానని అంబేద్కర్ రాజ్యాంగము అందరి కోసం రాశాడని అంబేద్కర్ అందరివాడు అని కొనియాడారు. ఈ కార్యక్రమానికి నాయకులు అధికారులు గ్రామ ప్రజలు



పూలమాలలు వేసి అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. బూర్గంపహాడ్ మాల మహానాడు అధ్యక్షుడు పిల్లి లాలయ, పినపాక నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు పిల్లి ఆదిలక్ష్మి, కార్యదర్శి అప్పారావు, గ్రామ పెద్దలు, యువత అధిక సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ 134వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**జూలురుపాడు,ఏప్రిల్ 14 (నవభూమి ప్రతినిధి)** భారత రాజ్యాంగ నిర్మాత,ప్రపంచ మార్గ చూపరి డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అంబేద్కర్ గొప్ప నాయకుడని ఆయన మేధస్సుతో రాజ్యాంగాన్ని వ్రాసి అన్ని వర్గాల ప్రజలకు సామాజిక సమ న్యాయం కల్పించారని ప్రశంసించారు. ఈసందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలోతు మంగిలాల్ నాయక్ అంబేద్కర్ కు నివాళి అర్పించారు. ఆయన మాట్లాడుతూ దళిత గిరిజన బలహీన వర్గాలకు అంబేద్కర్ దైవ సమానుడని ఆయన కృషి వల్లనే మా వర్గాలు స్వేచ్ఛ గా తిరగ గలుగుతున్నామని దానిని సహించలేని కొన్ని వర్గాలు ఆయన రాజ్యాంగాన్ని కూలదోయాలని కుయుక్తులు పన్నుతున్నారని విమర్శించారు. దానిని గ్రహించిన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో జోడో యాత్ర చేపట్టి కన్య కుమారి నుంచి కాశ్మీర్ వరకు అవగాహన కల్పించారన్నారు. అయినా సాక్షాత్తు పార్లమెంట్ వేదిక గా ఆయనను అవమానిస్తున్నారని అందుకే కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో జై బాపూ, జై భీమ్, జై సంవిదాన్ నినాదంతో గ్రామ గ్రామాన ప్రజలకు



అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. అధికారం ఏ ఒక్కరి సొత్తు కాదని రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తంచేశారు. రాజ్యాంగాన్ని రక్షించి,దాని స్ఫూర్తితో ప్రజలకు సామాజిక న్యాయం కల్పిస్తామన్నారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మధు,వాసు, నరసింహా రావు, సుగుణరావు, రామకృష్ణ , రాంబాబు, కిరణ్, సంజీవరావు, భాస్కర్, శ్రీను, రాథోడ్, సురేష్, గోపాల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# కాంట్రాక్టర్ నాసిరకం పని వల్లే పిల్లర్ కూలింది

## మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం

## నేలకూలిన పిల్లర్‌ను మాస్ లైన్ బృందం పరిశీలన

## అధికారుల పర్యవేక్షణ లోపం





**ములకలపల్లి ఏప్రిల్ 14 నవభూమి:** సీతారామ ప్రాజెక్ట్ కాలువలో నిర్మించిన వంతెన పిల్లర్ కృంగి, కూలిపోవడానికి అధికారుల నిర్లక్ష్యం, వంతెన నిర్మాణానికి సంబంధించిన కాంట్రాక్ట్,గుత్తేదారుల నాసిరకం పనికి నిదర్శనం అని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం అన్నారు. సోమవారం నాడు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ బృందం సీతారామ ప్రాజెక్ట్ కాలువ లో నిర్మించిన వంతెన కు క్రుంగి కూలిన పిల్లర్ ను పరిశీలించడం జరిగింది. పరిశీలించి ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్ట్ కాలువ ములకలపల్లి మండల పరిధిలో పూసుకుంట నుండి కమలాపురం పంప్ హౌస్ వైపుగా ప్రవహించేందుకు నిర్మించిన కాలువ పాల్వంచ, ములకలపల్లి ప్రధాన రహదారి మార్గం మధ్య సీతారామ ప్రాజెక్ట్ కాలవ కు బయట నుండి వచ్చే వరద నీరు కాలవలో పడకుండా వంతెన నిర్మించి వంతెన నుండి వరద నీటిని బయటకు ప్రవహింప చేయటం కొరకు నిర్మించిన వంతెన పిల్లర్ క్రుంగి కూలిపోవడానికి ప్రధాన కారణం సంబంధిత అధికారులు పర్యవేక్షణ లోపం కాంట్రాక్టు, గుత్తేదారుల నాసిరకమైన పనుల నిర్లక్ష్యం వలన ఏడాదికాకముందే కృంగి కూలిపోవడనికి ప్రధాన కారణమని, కాంట్రాక్టర్లు జేబులు నింపుకోవడం కొరకు నాసిరకమైన మెటీరియల్ తో నిర్మించడం జరిగిందని, దీనికి సంబంధించిన అధికారులు పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఈ విధమైన నాసిరకం పనులు చేయడానికి కారణమని, కొన్ని కోట్ల రూపాయలు గంగలో కలిసిపోయినాయని మండిపడ్డారు.నాసిరకం సిమెంటు ఇసుకతో భూమి క్రింద బేస్మెంట్ సరైన స్థితిలో నిర్మించకపోవడం వల్లే పిల్లర్ కృంగిపోవడానికి ప్రధాన కారణమని, భూమికి కనీసం ఐదు మీటర్లు బేస్మెంట్ తో పిల్లర్ నిర్మించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేదే కాదని పిల్లర్ కుంగిపోవడానికి ప్రధాన కారణం సంబంధిత అధికారులు, కాంట్రాక్టు గుత్తేదారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని మండిపడ్డారు. సీతారామ కాలువపై నిర్మించిన వంతెనను వానాకాలం రాకముందే మరల పునర్ధించకపోతే వంతెన కూలిపోయే ప్రమాదం ఉందని, వెంటనే యుద్ధ ప్రతిపదికన సంబంధిత అధికారులు కాంట్రాక్టర్లు పునర్నిర్మించాలని అధికారులను డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూప భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు కల్లూరు కిషోర్, మాస్ లైన్ పార్టీ ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి సంయుక్త మండల కార్యదర్శి కొర్సా రామకృష్ణ పాల్గొనడం జరిగింది

# అంబేద్కర్‌కి నివాళులర్పించిన ఇల్లెందు సిపిఐ పార్టీ



**ఇల్లెందు ఏప్రిల్ 14 నవభూమి ప్రతినిధి:** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి ని పురస్కరించుకొని స్థానిక జెకె కాలనీలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన సిపిఐ పార్టీ ఇల్లందు పట్టణ కమిటీ. ఈ కార్యక్రమంలో నాయకులు కే సారయ్య, దేవరకొండ శంకర్, బాస శ్రీనివాస్, బంధం నాగయ్య, నజీర్ అహ్మద్, గుగ్గులోతు కృష్ణ, బొబ్బిశెట్టి సత్యనారాయణ, బొల్లి కొమరయ్య, నెల్లి కొమరయ్య, శ్రీనివాస్ రెడ్డి, ఎస్ కే వలీ, అంజయ్య గౌడ్, నెల్లి కొమరయ్య, మలీదు నాగరాజు తదితరులు పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులర్పించారు

# గుండాలలో ఘనంగా అంబేద్కర్ జయంతి



**గుండాల ఏప్రిల్14 నవభూమి:** గుండాల మండల కేంద్రంలో అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బొమ్మెర నాగేశ్వరరావు, బహుజన్ సమాజ్ పార్టీ బిఎస్పి మండల అధ్యక్షులు ఎనగంటి అనిల్ కుమార్ అధ్యక్షత వహించగా వీరి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఈ దేశంలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీల సంక్షేమానికి ఎంతో కృషి చేశారని అన్నారు తద్వారా భారత రాజ్యాంగంలో అనేకమైనటువంటి చట్టాలను తయారుచేసి సబ్బండ వర్గాల అభివృద్ధి కోసం పనిచేశారు. ఆ మహానీయుని ఆశయ సాధన కోసం ఎస్సీ ఎస్టీ బీసీలు సోదర భావంతో ఐక్యమత్యంతో భవిష్యత్తులో కలిసి పనిచేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పిలుపునిచ్చారు. అంబేద్కర్ అభిమాని షారోజ్ మాట్లాడుతూ అత్యంత వినయంతో, ఆయన జీవిత సందేశాన్ని మనసారా స్మరిస్తూ ప్రసంగాన్ని ప్రారంభించారు. అంబేద్కర్ జయంతి కేవలం ఒక వార్షికోత్సవం కాదని ఇది సమాజంలో అంతరాన్ని తొలగించి, సమానత్వాన్ని నెలకొల్పే బాధ్యతను గుర్తుచేసే రోజని తెలిపారు. మనం భారతీయులుగా గర్వపడాలని, కులం లేదా మతం ఆధారంగా కాదు అనే ఆయన సందేశాన్ని జీవితాల్లో అమలు చేయాలని తెలిపారు. ఈ మహానుభావుని జ్ఞాపకార్థం, మనమందరం విద్య, సమానత్వం, సోదరభావం పట్ల నిబద్ధతతో ముందుకు సాగాలని తెలిపారు. ప్రజాపంథా నాయకుడు మంగయ్య మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాల ప్రజల హక్కులను సమతుల్యం చేస్తూ, ప్రపంచానికే ఆదర్శమైన రాజ్యాంగాన్ని రూపొందించారని. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే మూల సూత్రాలను మన రాజ్యాంగంలో చేర్చడం ద్వారా, భారతదేశాన్ని ఒక ప్రజాస్వామ్య, లౌకిక రాజ్యంగా నిలబెట్టారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఖధీర్ మాట్లాడుతూ విద్యావంతులుగా మారండి, సమస్యలపై ఉద్యమించండి, సంఘటితమవండి అనే సూత్రాలను ఇచ్చారని, విద్యే సామాజిక పరివర్తనకు శక్తివంతమైన ఆయుధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు బొమ్మెర రాంబాబు ఎనగంటి సంపత్ కుమార్ మరియు ఎమ్మార్పీఎస్ గుండాల మండలం ఉపాధ్యక్షులు కొండ్రు నారాయణ కొప్పుల బాబు బొమ్మెర సత్యం అంబెడ్కర్ అభిమాని, మీడియా ప్రతినిది షారోజ్, మాస్ లైన్ నాయకులు పూనెం మంగయ్య,తెల్లం రాజు ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా నాయకులు వాగబోయిన చంద్రయ్య దొర తుడుందెబ్బ నాయకులు కోడం వెంకటేశ్వర్లు, గోవిందా నరసింహారావు సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ స్థానిక మాజీ సర్పంచ్ కోరం సీతారాములు, దళిత సంఘం నాయకులు దుర్గం లక్ష్మీనారాయణ, బొమ్మెరా రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖదీర్, పల్లపు రాజేష్, అబ్దుల్ నబి, గ్రామస్తులు తవిడిశెట్టి నాగరాజు, గుర్రం రాములు, కొప్పుల లాలయ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కుల వివక్షతకు వ్యతిరేకంగా

# కుల నిర్మూలకై పోరాడటమే అంబేద్కర్‌కి నిజమైన నివాళి

- నేటి విద్యార్థులు,యువత అంబేద్కర్ స్ఫూర్తితో సమస్యలపై పోరాడాలి
- డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్ పిలుపు
- డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి



**రఘునాదపాలెం, నవభూమి, ఏప్రిల్ 14:** నేడు సమాజంలో ఉన్న కుల వివక్షతకు వ్యతిరేకంగా కుల నిర్మూలకై పోరాటమే అంబేద్కర్ గారికి ఇచ్చే నిజమైన నివాళి అన్ని,నేటి విద్యార్థులు,యువత అంబేద్కర్ స్ఫూర్తితో సమస్యలపై పోరాడాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్ పిలుపునిచ్చారు. రాజ్యాంగ నిర్మాత డా,బి. ఆర్.అంబేద్కర్ గారి 134వ జయంతి సంధ్భంగా డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ చిమ్మపుడి గ్రామ కమిటీల ఆధ్వర్యంలో గ్రామంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడుతూ నాడు అంబేద్కర్ గారు సమాజంలో కుల వ్యవస్థ పోవాలని,కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడారని,రాజ్యాంగ పరిషత్ చైర్మెన్ గా ఉండి రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన మహనీయుడు అంబేద్కర్ గారు అన్ని ఆయన అన్నారు.కానీ నేటికీ సమాజంలో ఆ కుల వివక్షత తీవ్రంగా ఉందని,నేడు దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెంచిపోసిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగం స్థానంలో నాడు అంబేద్కర్ కాల్చివేసిన మను స్మృతులను,మనుధర్మ శాస్త్ర నీ తీసుకొచ్చి రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారనీ ఆయన విమర్శించారు. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చాకే దళితులపై,అణగారిన వర్గాలపై దాడులు పెరిగిపోయాయని, బిజెపి నాయకులకు అంబేద్కర్ గురుంచి మాట్లాడే అర్హత లేదని ఆయన అన్నారు.నేడు దేశంలో కులం, మతం పేరుతో రెచ్చగొట్టి బిజెపి చేస్తున్న మతోన్మాద రాజకీయాలకు అతీతంగా అంబేద్కర్ స్ఫూర్తితో నేటి విద్యార్థులు, యువత పోరాడాలని ఆయన పిల్పునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు దొంతు గణేష్, దశరధ, వీరబాబు, జోనెబోయిన నవీన్, షేక్ నాగుల్ మీరా, లింగనబోయిన మనోజ్, లోకేష్, నాగరాజు, సుప్రియ తదతరులు పాల్గొన్నారు

# నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో

# ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 14:(నవభూమి ప్రతినిధి)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి భాగంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఎన్ ఎం సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ఎస్సీ కాలనీ, రాజీవ్ గాంధీ నగర్, రాజీవ్ గృహ కల్ప, ప్రగతి నగర్, బాచుపల్లి, బౌరంపేట్ లోని ఇందిరమ్మ కాలనీ లలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగాన్ని మన దేశానికి ప్రసాదించిన నాయకుడు భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ అని, ఆయన అడుగుజాడల్లో పయనించి ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేస్తూ భావితరాలకు ఆదర్శంగా నిలవాలని అప్పుడే ఆయనకు మనం నిజమైన నివాళులర్పించిన వారమవుతామన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి

**కొత్తగూడెం ఏప్రిల్ 14 నవభూమి ప్రతినిధి:** సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సింగరేణి ప్రధాన కార్యాలయ, హెచ్ఆర్‌డి కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం ఘనంగా నిర్వహించారు. జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్, ఐఆర్, పిఎం కవితా నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సంస్థ డైరెక్టర్ (ఈఎం) డి.సత్యనారాయణ రావు మరియు విశిష్ట అతిథి డైరక్టర్ (పిపి) పా కే. వెంకటేశ్వర్లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి డా. బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం కేక్ కట్ చేసి సింగరేణియులకు అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా డైరెక్టర్ (ఈఎం) డి.సత్యనారాయణ రావు మాట్లాడుతూ... బాబా సాహెబ్ అంబేద్కర్ ముఖ్యంగా స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం మరియు ప్రజస్వామ్యం అనే ముఖ్యమైన సూత్రాలపై ఈ సమాజాన్ని ముందుకు తీసుకెళ్లగలిగితే ఈ సమాజంలో ఎవరు కూడా వివక్షత కు గురికాకుండా అందరూ కూడా సమానమైన ఫలాలను పొందడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. సమ సమాజ నిర్మాణంలో విద్య వలన వ్యవస్థను మార్చవచ్చు అని పునరుద్ఘాటించారు. అంబేద్కర్ చిన్నప్పటినుండి ఎన్నో కష్టాలను, అవరోధాలను అధిగమించారని తెలిపారు. వారు అకుంఠిత దీక్ష ద్వారా ఎన్నో డిగ్రీలు, డాక్టరేట్లు చేసి సామాజంలో ఉన్న రుగ్మతలను రూపు మాపారాని, ఆయనకు వచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని భారత దేశానికి ఒక మంచి రాజ్యాంగాన్ని అందించారని కొనియాడారు. ప్రతీ ఒక్కరూ మన రాజ్యాంగం పై అవగాహన కలిగి ఉండాలని కోరారు.

విశిష్ట అతిథి డైరక్టర్ (పిపి) పా కే. వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ డా బిఆర్ అంబేద్కర్ భారత దేశ దిక్సూచి, మహాజ్ఞాని, బహుముఖ ప్రజ్ఞాశాలి అని, ఆయన రాసిన భారత రాజ్యాంగం ప్రపంచం ఖ్యాతిని పొందిందని, అంబేద్కర్ అందరివాడన్నారు. అందరూ బాగా చదువుకోవాలని తద్వారా సంస్కారం సమానత్వం మానవ హక్కులు విజ్ఞత తెలుస్తుందని వివరించిన మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అన్నారు. అదే విధంగా మన సిఎండి ఎన్.బలరామ్, మార్గనిర్దేశంలో మన సంస్థలో కూడా ఎస్సి, ఎస్టి, బిసి లను ప్రోత్సహించడంలో గాని ఎక్కడా కూడా వివక్ష లేకుండా రాజ్యాంగబద్ధంగా నడుచుకుంటుందని, సింగరేణి సంస్థ లో రిజర్వేషన్ మరియు ఆర్ఓఆర్ అమలు చేస్తున్నామని







అన్నారు. అదే విధముగా సంస్థకి 2025-26 ఆర్థిక సంవత్సరం లో నిర్దేశించిన 76 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి లక్ష్య సాధనలో సహకరించి సంస్థ అభివృద్ధి కొరకు పాటుపడాలని కోరారు. ఈ సందర్భంగా అంబేద్కర్ దేశానికి మరియు సమాజానికి అందించిన సేవలను ఈ తరం విద్యార్థుల యందు అవగాహన కల్గించించడానికి నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. జనరల్ మేనేజర్ (పర్సనల్) వెల్ఫేర్, ఐఆర్ పిఎం కవితా నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు డైరెక్టర్ (ఈఎం) డి.సత్యనారాయణ రావు, డైరక్టర్ (పిపి) పా కే. వెంకటేశ్వర్లుతో పాటు జనరల్ మేనేజర్(ఫైనాన్స్) ఎం.సుబ్బా రావు, జిఎం(ఈఎం) ఎలిషా, జిఎం(ఆర్ డి) ఎం.కనకయ్య, జిఎం(ఈఎం) ఎన్.దామోదర్, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్‌వి.రమణ మూర్తి, ప్రతినిధ్య సంఘం కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబర రావు, సిఎంఓఏఐ కార్పొరేట్ ప్రెసిడెంట్ ఎస్.వెంకటాచారి, లైసన్ ఆఫీసర్లు కే.హాతిరామ్, ఎస్‌టి అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ.భాస్కర్ రావు. బి.కర్ణ, ఎస్‌సి



అసోసియేషన్ ప్రెసిడెంట్ వై.ఓదెలు, ఎక్జిక్యూటివ్ మెంబర్ పి.అంకుష్, ఎస్‌సి,ఎస్‌టి సంక్షేమ సంఘం నాయకులు బి. నాగేశ్వరరావు, కోదండరామ్, గోనె శ్రీకాంత్, , డిజిఎం(పర్సనల్) లైసన్ సెల్ ఇంచార్జ్ కే.అజయ్ కుమార్, ఏజిఎం పర్సనల్ జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం(పర్సనల్) లు కే.నారాయణ రావు, ముకుంద సత్యనారాయణ, డివై.పిఎం బి.సుశీల్ కుమార్, సీనియర్ పిఓ టి.శ్రీనివాస రావు, మేనేజ్మెంట్ ట్రైనీ (పర్సనల్) కే.ఉదయ్ కుమార్, సివిల్, పర్సనల్, ఈఎం మరియు ఇతర అధికారులు మరియు ఎస్సి, ఎస్టి సంఘ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫిట్నెస్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

**అశ్వారావుపేట రూరల్ ఏప్రిల్ 14 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం పేరాయి గూడెం గ్రామానికి చెందిన పెద్దలు, యువకులు కొంతమంది ఒక గ్రూపుగా ఏర్పడి వాకింగ్ మరియు నిత్యం వ్యాయామ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎంతోమందికి ఆరోగ్యాన్ని పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఫిట్నెస్ సాధిస్తే వచ్చే ఉపయోగాలు గురించి తెలియజేస్తుంటారు. అదేవిధంగా సామాజిక కార్యకలాపాలలో కూడా చాలా ఐక్యతగా పాల్గొంటారు, వాళ్ళ ఫిట్నెస్ గ్రూపుగా ఏర్పడి పలు కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. అదేవిధంగా అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సోమవారం వారు చేసిన జయంతి వేడుకలు చూసి అందరూ వారిని ప్రశంసిస్తున్నారు. రాజ్యాంగ నిర్మాత పట్ల వారికి ఉన్న గౌరవం అభిమానాన్ని వారు చూపించిన విధానానికి ప్రజలందరూ వారిపై ప్రశంసలు కురిపించారు. ఫిట్నెస్ గ్రూప్ సభ్యులు మాట్లాడుతూ ఈరోజు ఉదయం అంబేద్కర్ జయంతి సందర్భంగా మా గ్రూప్ సభ్యులందరూ కలిసి ఎంతో సంతోషంగా ఈ కార్యక్రమం నిర్వహించినందుకు సంతోషం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంతో పాటు భవిష్యత్తులో ఎన్నో కార్యక్రమాలు మా ఈ ఫిట్నెస్ ఫ్రెండ్స్ ద్వారా జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జుజ్జువరపు శ్రీరామమూర్తి, బొబ్బరి సురేష్, తగరం అను బాబు, తగరం దావీద్, చిప్పనపల్లి శ్రీను, నార్లపాటి సుబ్బారావు, తడికమళ్ళ సోమరాజు, పసుపులేటి మహేష్, బలరాం, తగరం అశోక్ తదితరులు పాల్గొన్నారు.





## జై భీమ్ నినాదాలతో మార్మోగిన జూలూరుపాడు

- ప్రత్యేక రీతిలో జయంతి వేడుకలు నిర్వహించిన వెంగన్నపాలెం దళితులు
- ముఖ్య అతిథిగా పాల్గొన్న జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత సిద్దెల రవి



**జూలురుపాడు,ఏప్రిల్ 14 (నవభూమి ప్రతినిధి)** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలు పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు,సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. వెంగన్న పాలెం గ్రామానికి చెందిన దళితులు ప్రత్యేక రీతిలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా విద్యా వంతుడు, అధ్యాపకుడు,కవి, గాయకుడు,జాతీయ అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత సిద్దెల రవి పాల్గొన్నారు. ప్రత్యేక వాహనాన్ని అలంకరించి అంబేద్కర్ చిత్ర పటన్ని ఏర్పాటుచేసి డి జే సౌండ్ సిస్టంతో గీతాలను ఆలపిస్తూ,బాణా సంచా కాల్చుతూ పండుగ వాతావరణంలో జై భీమ్ జై భీమ్ అంటూ నినాదాలు చేస్తూ యువతి యువకులు,మహిళలు పిల్లలు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సిద్దేల రవి ప్రసంగిస్తూ అంబేద్కర్ కొందరివాడు కాదని అందరివాడు అని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 200 పై దేశాలలో విజ్ఞాన దినోత్సవాన్ని నిర్వహిస్తారని తెలిపారు. ఈ రోజులలో రాజకీయ నాయకులు లబ్ధికోసం పదవులకు రాజీనామా చేస్తారని అంబేద్కర్ న్యాయ శాఖా మంత్రి గా పార్లమెంటు లో మహిళల ఆస్తి హక్కు కోసం ప్రవేశ పెట్టిన హిందూ కోడ్ బిల్లు వీగి పోయినందుకు బాధతో రాజీనామా చేశారన్నారు. ఆయన బహుముఖ మేధస్సును గుర్తించి రాజ్యాంగ రచనా కమిటీకి ఎన్నుకూన్నారని అన్నారు. ఆయన వ్రాసిన రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు గడచినా అనేక క్లిష్ట సమస్యలకు పరిష్కారం చూపుతుందని ప్రశంసించారు. ఏప్రిల్ నెల ప్రత్యేకమైనది సంఘ సంస్కర్తలు,దళితజాతి,మహిళలకు మార్గదర్శులు బాబూ జగ్జీవన్ రాం,మహాత్మా జ్యోతి రావు పూలే, అంబేద్కర్ లాంటి మహానుభావులు జన్మించారని తెలిపారు. వారి స్ఫూర్తి తో అట్టడుగున ఉన్న దళితులు,బలహీన వర్గాలు సమాజాన్ని శాసించటానికి జ్ఞాన సముపార్జన ఏకైక మార్గమని దిశా నిర్దేశం చేశారు. రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బ తీయటానికి కొన్ని శక్తులు పొంచి ఉన్నాయని ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీలంతా ఐక్యతతో తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు. తన గానమృతంతో సభికులను ఆకట్టుకున్నారు. వెంగన్నపాలెం దళితులు రాజకీయ తరతమ భేదాలు లేకుండా అధిక సంఖ్యలో ప్రజలు నాయకులు పాల్గొని స్ఫూర్తివంతంగా నిలిచారు

## విప్లవ ఉద్యమ అగ్రనేత ముక్తార్ పాష

# నేడు కొత్తపేటలో భారీ స్థూపావిష్కరణ - సభ

**పూకె రామకృష్ణ / గుండాల ఏప్రిల్14 నవభూమి ప్రతినిధి:** మట్టి నుండి మాణిక్యం ఆవిర్భవించినట్లుగా దట్టమైన అడవులున్న గుండాలలో కష్టం తెలియని పోలీసు పటేల్ కుటుంబంలో పుట్టిన ఎస్కే ముక్తార్ పాషా తన బాల్యంలో కంటి ముందు ఆదివాసులు, పేద ప్రజలు అనుభవిస్తున్న కష్టాలను చూసి దోపిడి రహిత సమాజం కోసం ఆలోచన చేసి తన నిండు జీవితాన్ని ప్రజల కోసం అంకితంచేసి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీలో అంచెలంచెలుగా ఎదిగి పార్టి కేంద్ర కమిటీ సభ్యుడిగా, అగ్రనేతగా ఎదిగాడు.

**కార్మికవర్గ పక్షపాతిగా ఐ ఎఫ్ టి యు జాతీయ ప్రధాన కార్యదర్శిగా పాషా**

కార్మిక రంగంలో అడుగుపెట్టి మహబూబాబాద్ నుండి ఇల్లందు వరకు ఉన్న 35 పెంకు ఫ్యాక్టరీలలో పనిచేస్తున్న కార్మికులకు టైల్స్ వర్కర్స్ యూనియన్ ను స్థాపించాడు. ఆ యూనియన్ కు వ్యవస్థాపక అధ్యక్షుడిగా చనిపోయే నాటి వరకు కొనసాగాడు. పెంకు కార్మికులకు వేతనాలు, సెలవులు, బోనసు, పిఎఫ్, గ్రాట్యుటీ తదితర హక్కులను సౌకర్యాలను సాధించి పెట్టాడు. సింగరేణి కార్మికుల హక్కుల సాధనకు ఏర్పడిన విప్లవ కార్మిక సంఘం జి ఎల్ బి కె ఎస్ లో జనరల్ సెక్రెటరీగా బాధ్యతలలో ఉన్నాడు. సింగరేణి పరిరక్షణ, వేతన ఒప్పందాలు సకాలంలో చేయాలని కార్మికుల హక్కుల సౌకర్యాల కోరకు అనేక ఉద్యమాలు నిర్వహించాడు. ముక్యంగా కోయగూడెం ఓపెన్ కాస్ట్ లో ప్రైవేటు సర్ఫేస్ మైనర్ ద్వారా బొగ్గుతవ్వకాలకు వ్యతిరేకంగా ఐ ఎఫ్ టి యు, న్యూ డెమోక్రసీ ఆద్వర్యంలో పాషా రూపొందించిన ఉద్యమం సింగరేణి వ్యాపితంగా 17 రోజుల సమ్మెకు దారితీసింది. ఇది ఎంతో మిలిటెంట్ ఉద్యమంగా పేరు గడించించింది. ఈ పోరాటం నాటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వాన్ని సహితం కదిలించింది. 1998లో ప్రారంభం అయిన సింగరేణి కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలలో పాషా నాయకత్వంలో కొత్తగూడెం కార్పొరేట్ మరియు కొత్తగూడెం డివిజన్ లను ఐ ఎఫ్ టి యు గెలుచుకుంది. సింగరేణిలో పనిచేస్తున్న 40వేల మంది కాంట్రాక్టు కార్మికులకు చట్టబద్ధంగా ఇవ్వాల్సిన జీతాలు చెల్లించాలని, కాంట్రాక్ట్ లేబర్ చట్టాలను అమలు చేయాలని 8 గంటల పని, సెలవులు, బోనసు, సి ఎం ఆర్ ఎఫ్, గ్రాట్యుటీ, యూనిఫాం, క్యాంటీన్, హాస్పిటల్, జె బి సి సి ఎల్ ప్రకారం వేతనాలు చెల్లించాలని, సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అనేక ఉద్యమాలకు ఆయన నాయకత్వం వహించాడు. కొత్తగూడెం ప్రధాన కార్యాలయం వద్ద 6 గంటల పాటు జరిగిన అర్ధనగ్న పికెటింగ్ సింగరేణి కార్మిక ఉద్యమ చరిత్రలో ఎంతో ప్రాముఖ్యత కలిగినది. కోల్కత్తా, డీల్లీ, నాగపూర్ లాంటి ప్రాంతాల్లో జరిగిన జె బి సి సి ఐ సమావేశాల సందర్భంగా కాంట్రాక్టు కార్మికులను కదిలించి చేసిన ఉద్యమాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, బొగ్గగనుల యాజమాన్యాలు, జె బి సి సి ఐ సంఘాల పై వత్తిడి పెంచి 2013లో హై పవర్ వేతనాలు నిర్ణయించే వరకు వచ్చింది. 2015 ఫిబ్రవరి 12నుండి 35 రోజుల పాటు సింగరేణి వ్యాపితంగా 30 వేలమంది ఓపెన్ కాస్ట్ ఓవర్ బర్డెన్(ఓబీ)కాంట్రాక్టు కార్మికులు జరిపిన నిరవధిక సమ్మెతో ముఖ్యమంత్రి కేసీఆర్, సింగరేణి యాజమాన్యం, జె బి సి సి ఐ నిర్ణయించిన వేతనాలు చెల్లిస్తామని ప్రకటన చేయాల్సిన పరిస్థితికి నెట్టబడ్డారు. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు బ్యాంకు ద్వారా అమలుచేయడం సింగరేణిలో ఉన్న సెలవులు కాంట్రాక్ట్ కార్మికులకు అమలు చేయడం, బోనసు, పిఎఫ్, హాస్పిటల్, క్యాంటీన్, యూనిఫామ్, లాభాల్లో కాంట్రాక్టు కార్మికులకు వాటా చెల్లింపు, క్వార్టర్స్ అమలు చేయాలని కోరుతూ అనేక ఉద్యమాలు పాషా దర్శకత్వంలో జరిగాయి. నేడు అమలు జరుగుతున్న హక్కులు, సదుపాయాలు, సౌకర్యాలకు నాటి ఐఎఫ్టియు నిర్వహించిన పోరాటాలా కారణంగా ఉన్నాయి. అంతే కాకుండా సినీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఇల్లందు ఏరియాస్ సినీ వర్కర్స్ యూనియన్, హమాలీ మిల్ వర్కర్స్ యూనియన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్, మాదార%శీ% స్టీల్ ప్లాంట్ వర్కర్ యూనియన్, సెక్యూరిటీ వర్కర్ యూనియన్, సైకిల్ రిపేర్ వర్కర్స్ యూనియన్, మహేంద్ర వెదురు కార్మిక సంఘం, సింగరేణి కోల్ వే బ్రిడ్జి లోడింగ్ అన్ లోడింగ్ వర్కర్స్ యూనియన్, క్వారీ వర్కర్స్ యూనియన్, బయ్యారం ఇనుపరాయి కార్మిక సంఘం, ఖమ్మం జిల్లా మోటర్ వర్కర్స్ యూనియన్, ఆటో వర్కర్స్ యూనియన్ తదితర 20 అనేక కార్మిక సంఘాలను స్థాపించడంలో పాషా కీలకంగా వ్యవహరించారు. యూనియన్ లు నిర్మాణం చేయడంలో వాటిని చైతన్యవంతంగా నడిపించడంలో కామ్రేడ్ ముక్తార్ పాషా పాత్ర కృషి ఎనలేనిది.

**పీడిత ప్రజలకు అండగా పోరాడిన ముక్తార్ పాష**

ఆదివాసి గిరిజన పీడిత ప్రజలకు మౌలిక సమస్యల పరిష్కారం ద్వారానే విముక్తి జరుగుతుందని ముక్తార్ పాషా భావించాడు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఫారెస్ట్ అధికారులు, పోలీసులు, వడ్డీవ్యాపారస్తులు అమాయక ప్రజలను మోసం చేసి దోపిడీ చేయడానికి వ్యతిరేకంగా అనేక పోరాటాలను పాషా నిర్మించాడు. పార్టీ బయ్యారం సబ్ డివిజన్ కమిటీ సభ్యుడిగా సబ్ డివిజన్ సెక్రెటరీగా డివిజన్ కార్యదర్శిగా ఏరియా కమిటీ ప్రధాన బాధ్యుడిగా, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడిగా, కేంద్రకమిటీ స్థాయివరకు అంచలంచలుగా ఎదిగాడు. ముఖ్యంగా ఆదివాసి ప్రజలు సాగుచేస్తున్న భూములకు పట్టాల కొసం, ఏజెన్సీ ప్రాంతాల్లో 1/70 చట్టం కట్టుదిట్టంగా అమలుచేయాలని, అటవీహక్కుల చట్టం, పీసా చట్టం, రాజ్యాంగంలో షెడ్యూల్ ప్రాంతాలకు కల్పించిన షెడ్యూల్ 5,6 లను కట్టుదిట్టంగా అమలుచేయాలని, అడువులను ఆదివాసి ప్రాంతాలను విద్వసంచేసే ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా ప్రజలను ఉద్యమాలలో కదిలించాడు. ముఖ్యంగా పునుకుడు చేలకలో విమానాశ్రయ%శీ% ఏర్పాటుకు వ్యతిరేకంగా ఆయన నిర్మించిన ఉద్యమం తాత్కాలిక విజయాలు సాధించింది. ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గంలో సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీని అభ్యర్ధి చాపల ఎర్రయ్య, గుమ్మడి నరసయ్యలను గెలిపించడం కోసం ఆయన విశేషంగా కృషి చేశాడు. ఆయన 1978లో చేపల ఎర్రయ్య విజయం సాధించడానికి కీలక పాత్ర పోషించాడు. 1983 నుండి గుమ్మడి నరసయ్యను 5 సార్లు గెలిపించడానికి పాష అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ గా క్రియాశీలకమైన పాత్ర పోషించాడు. భద్రాచలం కేంద్రంగా ఆదివాసి జిల్లాను ఏర్పాటు చేయాలని, ఇల్లందును రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటుచేయాలని పాషా నాయకత్వంలో ఆందోళనలు జరిగాయి. పీడిత ప్రజల పక్షపాతిగా ఉద్యమాలు నిర్వహించడం, కార్మిక వర్గానికి నాయకత్వం వహించి పక్షపాతిగా ఉన్నందున ప్రభుత్వ శత్రుమూకలు ఆయనపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఆయన పై దాడులు చేసిన సందర్భాలూ ఉన్నాయి. విప్లవ కారులుగా ఉండి అతివాద ధోరణిలో ఉన్న పీపుల్స్ వార్, మాఫియా ముఠాకు చెందిన శక్తులు డెత్ వారెంట్ లు, భౌతిక దాడులకు పూనుకున్నాయి. అక్రమ కేసులు జైలు నిర్భంధాలను చవిచూసినా పాషా ఏమాత్రం వెనకడుగు వేయకుండా మరింత మొండిగా నిలిచాడు. చంద్ర పుల్లారెడ్డి రూపొందించిన ప్రతిఘటన పోరాటం రాజకీయాలకు బలమైన ప్రతినిధిగా ఉండటమే కాకుండా ఆయన నాయకత్వంలో ప్రజలను మిలిటెంట్ పోరాటాలకు సిద్ధం చేశాడు. 1991 మే 29న కాచనపల్లి బూటకపు ఎదురు



కాల్పులలో పాషా సన్నిహితుడు నంబూరి సీతారామారావుతో పాటు టేకులపల్లి ఉద్యమ నేతలు నోముల పరశు రాములు, చింతా లక్ష్మీ, సుశేనా, దళనేత కోటన్నలను అత్యంత కిరాతకంగా హత్య గావించ బడ్డారు. 1996 జూన్ 23న లడాయి గడ్డలో పార్టి కొత్తగూడెం డివిజన్ కార్యదర్శిగా ఉన్న ప్రతిఘటన పోరాట నాయకుడు, పాషా సహచరుడు చంద్ర కృష్ణమూర్తి (ఎల్లన్న) అమరత్వం పొందినప్పుడు ఆయన ఎంతగానో కృంగిపోయాడు. కీలక నేతలు అమరులు కావటంతో ఉద్యమానికి నష్టం రాకుండా డివిజన్ ఉద్యమ బాధ్యతలను పార్టీ డివిజన్ కార్యదర్శిగా పాష భుజానికెత్తుకొన్నాడు. ప్రతిఘటన పోరాట దళాలతో సారధ్య%శీ% వహించి వాటిని చురుకుగా నడిపించడంలో, దళాలను బలోపేతం చేయడంలో, ముఖ్యమైన పాత్రను పోషించాడు.

**విప్లవ పార్టీల ఐక్యతకు చర్చల కెళ్ళి ప్రాణత్యాగం చేసిన నేత**

దోపిడి శక్తులకు వ్యతిరేకంగా బిజెపి, ఆర్ఎస్ఎస్ మోడీషాలు అమలు చేస్తున్న బ్రాహ్మణీయ మతోన్మాద చర్యలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ప్రజలను ఏకం చేసి ఉద్యమాలను బలోపేతం చేయాల్సిన సందర్భం నేడు ఉందని పాషా భావించాడు. అడవులను అడవులలో నెలకొని ఉన్న సంపదలను, వనరులను దోచుకోవడం విచ్చలవిడిగా జరుగుతుందని, పరిశ్రమలను మోడీ మిత్రులైన అంబానీ, ఆధానీలకు కట్టబెట్టే కార్పొరేట్ దోపిడికి వ్యతిరేకంగా కార్మికులను ప్రజలను ఐక్యం చేసి పోరాటాలు నిర్మించేందుకు పూనుకోవాల్సిన సందర్భాన్ని విప్లవశక్తులు గుర్తించాల్సిన అవసరం ఉందని పాషా భావించాడు. అందుకోసం తీవ్రంగా ఆలోచన చేశాడు. అందుకై పార్టీలో కేంద్ర కమిటీ స్థాయిలో కార్యాచరణను తీసుకునేందుకు ప్రయత్నం చేశాడు. విప్లవ సంస్థలు ఐక్యం కావాల్సిన అవసరాన్ని గుర్తించి 2020 ఆగస్టులో దేశ%శీ%లో ఉన్న నాలుగు విప్లవ సంస్థలతో ఐక్యత కోసం మొదటి ధఫా చర్చలు చేశాడు. ఈ చర్చల సందర్భంగానే ఆయన కరోనా మహమ్మారికి గురై 24.9.2020న కామ్రేడ్ ముక్తార్ భాష అస్తమించాడు. కామ్రేడ్ ముక్తార్ పాష తేదీ 24.9. 2020 న అస్తమించిన న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు, ఐ ఎఫ్ టి యు జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎస్ కె. ముక్తార్ పాష జ్ఞాపకార్ధం మహబూబాబాద్ జిల్లా కొత్తపేటలో 55 అడుగుల భారీ స్థూపాన్ని సిపిఐ(ఎం.ఎల్) ఏరియా కమిటీ నిర్మాణం చేశాయి. భారత కార్మిక ఉద్యమ భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్ టి యు) జాతీయ ప్రధాన కార్యదర్శిగా సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులుగా బాధ్యతలు నిర్వహించి మరణించిన పాషా స్మారక స్థూపాన్ని 15 ఏప్రిల్ 2025న పాష సన్నిహితులు సహచరులు సాధినేని వెంకటేశ్వరరావు, గౌని ఐలయ్య, ఆవునూరి మధు, జే. సీతారామయ్య తదితరులు ఆవిష్కరణ చేయనున్నారు. ఈ సందర్భంగా బయ్యారంలో వేలాది మందితో ప్రదర్శన నిర్వహించి స్మారక సభను నిర్వహిస్తున్నారు. ఈ సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు సాధినేని వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ వి.సంధ్య, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జి. అనురాధ, ముక్తి సత్యం,



బండారి ఐలయ్య, ఏం. ఏసు, ఏపూరి వీరభద్రం, మురళి కృష్ణ, గిరి తదితరులు ప్రసంగించనున్నారు.

## గార్లలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**గార్ల, నవభూమి, ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను అంబేద్కర్ జయంతి ఉత్సవాల కార్యనిర్వహణ కమిటీ, అంబేద్కర్ వ్యవస్థాపక కమిటీ, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం గార్లలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం, జలాభిషేకం పిదప పూలమాలలు వేసి నివాళులర్పించగా సిపిఎం పార్టీ కార్యకర్తలు అంబేద్కర్ చిత్రపటాన్ని గార్ల పురవీధుల్లో ఊరేగించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పునరంకితం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాల కార్యనిర్వహణ కమిటీ సభ్యులు గంగుల చిన వెంకటేశ్వర్లు, నాగులపాటి శంకర్, పోతుల బుచ్చిబాబు, డబ్ల్యూ. రమేష్, గిన్నారపు మురళి, అంబేద్కర్ విగ్రహ వ్యవస్థాపక కమిటీ సభ్యులు నేతగాని నాగేశ్వరరావు, సిరపంగి నాగేశ్వరరావు, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి వంగూరి రాములు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గుండా వెంకట్ రెడ్డి,మండల కమిటీ అధ్యక్షుడు దనియాకుల రామారావు బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి విమల్ కుమార్ జైన్, లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజ్ కుమార్ జాదవ్, తదితరులు పాల్గొన్నారు. కాగా రాం పురం లో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టె బోయిన శ్రీనివాస్, సీతంపేట లో బిజెపి మహిళా మోర్చా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు గుండె బోయిన నాగమణి లు అంబేద్కర్ కు నివాళి అర్పించారు

## అలియాబాద్‌లో ఘనంగా డా. బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**శామీర్‌పేట, ఏప్రిల్ 14 (నవభూమి ప్రతినిధి) :** అలియాబాద్ లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి నాయకులు, గ్రామస్తులు పూల మాలలు వేసి ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. శామీర్‌పేట మండలం అలియాబాద్ లో భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా మాజీ జడ్పిటిసి అనిత లాలయ్య, మాజీ సర్పంచులు గుర్క కుమార్ యాదవ్, కంటం కృష్ణారెడ్డి, నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల మేరకు ప్రతి ఒక్కరూ పని చేయాలి కోరారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళ్లులు



**కుత్బుల్లాపూర్ – ఏప్రిల్ 14:(నవభూమి ప్రతినిధి)** భీంరావ్ రాంజీ అంబేద్కర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా దుండిగల్ మున్సిపల్ ఆఫీసు నందు మున్సిపల్ ఇంజనీర్ బి సురేందర్ నాయక్ వారి పటానికి పూలమాలలు వేసి వారు చేసిన సేవలను కొనియాడినారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ స్టాప్ పాల్గొన్నారు

## శామీర్‌పేటలో ఘనంగా డా. బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**శామీర్‌పేట, ఏప్రిల్ 14 (నవభూమి ప్రతినిధి) :** శామీర్‌పేట మండల కేంద్రంలో భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా మాజీ జడ్పిటిసి అనిత లాలయ్య, నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ దళిత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు బి.ఎన్.రామ్ మోహన్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల మేరకు పని చేయాలి ప్రభుత్వాన్ని కోరారు. బాబా సాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల 11నెలల 18రోజుల పాటు తన ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయకుండా రచించి భారత దేశానికి అప్పగించారని తెలిపారు. నేటి సమాజంలో విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారత ఎంతో అవసరమని తెలియజేసారు. అదేవిదంగా తెలంగాణ బడ్జెట్లో ఎస్ సి, ఎస్ టి నిధుల కేటాయింపులో 57,401కోట్లు, అందులో ఎస్సీలకు 40,231 కోట్లు ఎస్టీలకు 17,169 కోట్లు వివిధ శాఖలకు కేటాయించడం జరిగిందని అయినా నేటికీ కూడా సరైన మౌలిక సదుపాయలు లేక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయంపై ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# భారత రాజ్యాంగం అన్ని మత గ్రంథాల కన్నా గొప్పది

■ **తెలంగాణ సాంస్కృతిక సారథి, రచయిత యశ్ పాల్**

**ఖమ్మం రూరల్, నవభూమి, ఏప్రిల్ 14:** బైబిల్, ఖురాన్, భగవద్గీత కంటే భారత రాజ్యాంగం ఎంతో గొప్పదని, నత గ్రంథాలకు కాలం చెల్లిందని, నేటి ప్రపంచానికి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే అనుసరించదగిన గ్రంథమని ప్రముఖ రచయిత, గాయకులు, తెలంగాణ సాంస్కృతిక సారథి, రాష్ట్ర రచయితల కోఆర్డినేటర్ యశ్ పాల్ అన్నారు. సోమవారం ఖమ్మం రూరల్ మండలం కొండాపురం, సీతారాంపురం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కాలం చెల్లిన మత గ్రంథాల వల్ల ప్రపంచంలో అల్లర్లు, హత్యలు తప్ప మరొకటి లేదని, భారతదేశంలో భవిష్యత్తు అంధకారంగా మారనున్నదని, మనువాదం కుట్రలతో రాజ్యాంగం హక్కులను కాలరాయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. తాజ్ మహల్ ను కూల్చాలని మాట్లాడటం ఇందుకు తార్కాణం అన్నారు. ఎవరి మతాన్ని వారు స్వేచ్ఛగా ప్రచారం చేసుకుని హక్కు రాజ్యాంగం ప్రసాదించిందని కొనియాడారు. ఖమ్మం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు దాసరి శ్రీను మాట్లాడుతూ ప్రపంచ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరును భారత పార్లమెంటుకు నామకరణం



చేయాలని బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బడుగు బలహీన వర్గాలకు అసలైన దేవుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కీర్తించారు. మాల మహానాడు జిల్లా ప్రచార కార్యదర్శి జమ్మి వీరబాబు అధ్యక్షతన జరిగిన ఈ సభలో హ్యూమన్ రైట్స్ జిల్లా చైర్మన్ చిలక బత్తిని కనకయ్య, మాల మహానాడు ఖమ్మం పట్టణ అధ్యక్షులు తురక నాగేశ్వరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ పాలపాటి మిన్ను, విశ్వబ్రాహ్మణ మండల నాయకులు ఆర్ ఎన్ చారి, చింతమల్ల బాబు, గండి చిన్న ఉపేందర్, వీరస్వామి, కోలపూడి పుల్లారావు, మెంటం శ్రీను, చింతమల్ల కరుణ, రంగుల వెంకన్న, దారా రవితేజ, నెల్లూరు జీవన్, గండి నాని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# కూకట్‌పల్లిలో ఘనంగా బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

■ **నివాళులర్పించిన కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**



**కూకట్ పల్లి, ఏప్రియల్ 14, నవభూమి ప్రతినిధి:** భారత రాజ్యాంగ నిర్మాణ శిల్పి, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని కూకట్పల్లి నియోజకవర్గంలో నివాళుల కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ



సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి అనుసరణీయమైనదన్నారు. సామాజిక న్యాయం కోసం ఆయన గళం విప్పి దేశ రాజకీయ వ్యవస్థను దిశానిర్దేశం చేశారని అన్నారు. అట్టడుగు స్థాయి నుంచి అత్యున్నత శిఖరాలకు ఎదిగిన అంబేద్కర్ జీవితాన్ని దేశ యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. విద్య, చట్టం, సమానత్వం విషయంలో ఆయన చూపిన మార్గం అందరికీ మార్గదర్శకం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నేతలు అంబేద్కర్ సేవలు, త్యాగాలను స్మరించుకుంటూ, సమానత్వం, సామాజిక న్యాయం లక్ష్యంగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో కూకట్పల్లి నియోజకవర్గంలోని వివిధ డివిజన్లకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, దేవాలయ కమిటీ సభ్యులు, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, మైనారిటీ విభాగం, ఎస్సీ సెల్, బీసీ సెల్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి వై జంక్షన్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

■ **నివాళులర్పించిన కేంద్ర మాజీ మంత్రి సర్వే, శేరి సతీష్‌రెడ్డిలు**

**కూకట్‌పల్లి, ఏప్రిల్ 14, నవభూమి ప్రతినిధి :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గంలోని వై జంక్షన్ వద్ద దళిత ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కేంద్రమంత్రి, మల్కాజిగిరి పార్లమెంట్ మాజీ సభ్యుడు సర్వే సత్యనారాయణ, కూకట్పల్లి నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి లు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్వే మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను నేటితరం యువత ఆచరణలో పెడితే, ప్రతి మానవుడు మహనీయుడిగా ఎదగవచ్చున్నారు. న్యాయవాది గా, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయవేత్త, సంఘ సంస్కర్తగా అంబేద్కర్ అనేక సేవలందించారని కొనియాడారు. భారత రాజ్యాంగ శిల్పిగా ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. అందరికీ ఆదర్శంగా నిలిచిన అంబేద్కర్‌కు జయంతి సందర్భంగా మనం చేసే నివాళి అంటే.. ఆయన కలలను నెరవేర్చేడమేనని అన్నారు. శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ దేవుడిలా మనుషుల్లో ఓ మహాత్ముడయ్యాడని కొనియాడారు. ఆయన రాసిన రాజ్యాంగం వల్లే నేడు దేశంలో ఒక వ్యవస్థ గా



పని చేస్తోందన్నారు. రాజ్యాంగాన్ని అడ్డగోలుగా విమర్శించడం సరికాదన్నారు. రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో అంబేద్కర్ గురించి మాట్లాడినప్పుడు, బీజేపీ నేత అమిత్ షా అంబేద్కర్ పేరు ప్రస్తావించకుండా రాముడి పేరుతో మతపరంగా వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు. మతాలను సమానంగా గౌరవించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి బి. సంజీవరావు, కార్పొరేటర్ అభ్యర్థి విట్టల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, మేకల మైకల్, ఏఎంసీ సభ్యుడు ఫణీంద్ర కుమార్, దళిత ఐక్య వేదిక సభ్యులు ఎడ్ల ప్రభాకర్, ఎడ్ల సత్యనారాయణ, వి. బాబ్జి, దేవసహాయం, రేష్మ నాయుడు, పొడుగు అప్పారావు, అంబేద్కర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు